నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్ 1
గురువారం 29 ఫిబ్రవరి 2024 www.navatelangana.com

## సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్



నిజాంపేట్ మండలంలోని దామల్ చెరువు సర్పంచ్ మన్నే మల్లయ్య తల్లి దుర్గ మ్మ ఇటీవల మరణించింది. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి బుధవారం మృతు రాలి ఇంటికి వెళ్లి సర్పంచ్ మల్లయ్యను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఎమ్మెల్యేతో పాటు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఈశ్వర్, సర్పంచ్ బబ్యా నాయక్ నాయక్, సంతోష్, నాయకులు విట్టల్, గొల్ల సంగమేశ్వర్, గంగారం, సాయిలు, గోపాల్, లక్ష్మయ్య గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రధానం

నవతెలంగాణ-జోగిపేట



తెలంగాణ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహిస్తున్న అక్షయపాత్ర సంస్థ పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమలలో పాల్గొన్న విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో బహుమతులు ప్రదానోత్సవం చేపట్టింది. అందులో భాగంగా అందోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడల్లో రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ విభాగంలో రాణించిన కుమారి రొయ్యల చందనను, ఎన్‌సిసి విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అవుసలి నిఖిల్‌లకు పూర్వ సుప్రీంకోర్ట్ జస్టిస్ యన్.వి. రమణ చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్‌లు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవిదాస్, ఎన్‌సిసి ఆఫీసర్ మాణయ్య,వ్యాయమ ఉపాధ్యాయలు వి.బి. శ్రీనివాస్, తెలుగు ఉపాధ్యాయులు సాయిలు, ఉపాధ్యాయిణులు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిచారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు షురూ

- మూడు జిల్లాల్లో 95.78 శాతం హాజరు
- ఒక్క నిమిషం ఆలస్యంతో పరీక్ష రాయని విద్యార్థులు
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- పరీక్షా కేంద్రాల్ని పర్యవేక్షించిన కలెక్టర్లు, డీఐఈఓలు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఆయా పరీక్షా కేంద్రాల్లో ప్రథమ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనువతించకూడదనే నిబంధన వల్ల కొందరు విద్యార్థులు పరీక్షకు హాజరుకాలేకపోయారు. ఆరోగ్యం ఇతర కారనాల రిత్యా కూడా కొందరు పరీక్షలకు గైరాజర్యారు. జనరల్, వొకేషనల్ విద్యార్థులు పరీక్షలు రాశారు. ఆయా పరీక్షా కేంద్రాలను కలెక్టర్లు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు పర్యవేక్షించారు.

సంగారెడ్డి జిల్లాలో 18780 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా తొలి రోజున 17988 మంది మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు. మిగతా 792 మంది విద్యార్థులు గైరాజయ్యారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం తొలి రోజు పరీక్షకు 95.78 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. సిద్దిపేట జిల్లాలో 44 కేంద్రాల్లో 11039 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 10328 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మరో 711 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 93.56 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరాయ్యరు. మెదక్ జిల్లాలో 6471 మంది ప్రథమ సంత్సరం విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 6113 మంది పరీక్షలకు హాజరయ్యారు. మరో 684 మంది విద్యార్థులు పరీక్షలకు గైరాజయ్యారు. 94 శాతం మంది పరీక్షలకు హాజరయ్యారు.

### సమన్వయంతో విధులు నిర్వహించాలి..

ఇంటర్ పరీక్షల నిర్వహణలో భాగంగా పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ పరీక్షలు సజావుగా సాగేలా చూడాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి కోరారు. బుధవారం ఆమె సంగారెడ్డి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రంలో విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, ప్యాన్స్, ఇతర సదుపాయల్ని కల్పించాలని విద్యా శాఖ అధికారుల్ని కోరారు.

– సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

**144 సెక్షన్ అమలు..**

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షల్ని పకడ్బందీగా నిర్వహించేందుకు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని మూడు జిల్లాల పోలీస్ ఉన్నతాధికారులు ప్రకటించారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం కోసం పోలీసులు చర్యలుఉ తీసుకున్నారు. పోలీస్ స్టేషన్ల నుంచి పరీక్షా కేంద్రాలకు పరీక్షా పత్రాలను చేరవేయడంతో పాటు మాస్ కాపింగ్‌కు పాల్పడకుండా చర్యలు తీసుకున్నారు. పరీక్షా కేంద్రాలున్న ప్రదేశాల్లో ఇంటర్‌నెట్ సెంటర్లు, జీరాక్స్ సెంటర్లు పూర్తిగా మూసివేశారు.

**నిమిషం ఆలస్యమైన విద్యార్థులు..**

మూడు జిల్లాల్లోనూ పలు పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయం కంటే ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా పరీక్షకు అనుమతించకూడదన్న నిబంధన వల్ల అనేక మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాలేకపోయారు. బెజ్జంకిలో ఒక విద్యార్థిని పది నిమిషాల ఆలస్యంగా పరీక్షా కేంద్రానికి చేరుకుంది. దీంతో ఆమెను పరీక్షకు అనుమతించలేదు. దీంతో విద్యార్థిని ఏడుస్తూ అధికారుల్ని బతిమిలాడదింది. అయినా ఒక్క నిమిషం ఆలస్యమనే నిబంధన వల్ల పరీక్ష రాయలేకపోయింది. అదే విధంగా పలు సెంటర్లలో కూడా ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను అనుమతించలేదు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను క్షుణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించారు. ఎలక్ట్రానిక్ వస్తువుల్ని తీసుకెళ్లనీయలేదు.

## భెల్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-రామచంద్రాపురం

నవరత్న కంపెనీల్లో ఒకటైన భెల్ సంస్థలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసం చేసి డబ్బులు వసూలు చేసిన ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సత్యసీల్ అనే భెల్ ఉద్యోగి.. భెల్ కంపెనీలో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి సుమారు 7 మంది దగ్గర నుంచి రూ.5 లక్షల 40 వేలు వసూలు చేశాడు. మాయమాటలతో డబ్బులు తీసుకుని ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించాడు. ఈ నేపథ్యంలో నిజం తెల్సుకున్న బాధితుడు మల్లన్నగారి విటల్‌రెడ్డి ఫిర్యాదు మేరకు రామచంద్రాపురం పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## ఔటర్ పై కారు అదుపుతప్పి.. ఒకరు మృతి

**ముగ్గురికి గాయాలు**

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఔటర్ రింగ్ రోడ్డుపై కారు అదుపుతప్పి బోల్తాబడ్డ ఘటనలో ఒకరు మృతి చెందగా మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్‌కు చెందిన హర్షిత్ రెడ్డి.. సదాశివపేట సెయింట్ ఆంటోనీ స్కూల్లో 4వ తరగతి చదువుతున్న తన తమ్ముడు చార్విక్ రెడ్డిని దించేందుకు కారులో బయల్దేరారు. ఈ క్రమంలో మల్లంపల్లి వద్ద తన స్నేహితులైన ఆదిలాబాద్ మావాల్ గ్రామస్తుడు స్వేశిక్, మరో మిత్రుడు వర్షిత్ రెడ్డిలు కారు ఎక్కారు. అయితే పటాన్‌చెరు మండలం రామేశ్వరం బండ శివారు ఔటర్ పై కారు అదుపుతప్పి ఎడమవైపు డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. దాంతో స్వేశిక్(20) తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న మరో ముగ్గురికి గాయాలవ్వగా మియాపూర్‌లోని శ్రీకర ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకట్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## మేళాసంఘం ఉపాధ్యాయుడికి 'నౌరిష్ ద చేంజర్' అవార్డ్

నవతెలంగాణ-మునిపల్లి

సంగారెడ్డి జిల్లా కంది వద్ద గల అక్షయ పాత్ర ఫౌండేషన్ 15వ వార్షికోత్సవం సందర్భంగా మునిపల్లి మండలంలోని మేళాసంఘం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న భుజంగంకు నౌరిష్ ద చేంజర్ అవార్డు దక్కింది. ఈ మేరకు బుధవారం సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రమణ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు అందుకోవడంలో అన్ని విధాలుగా ప్రోత్సహించి సహకరించిన మండల విద్యాధికారి దశరథ్‌కు తోటి ఉపాధ్యాయ బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి రమణ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు.

## కారు, బైక్ ఢీ.. ముగ్గురు మృతి

నవతెలంగాణ-నంగునూరు



కారు, బైక్ ఢీకొన్న ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఈ ఘటన రాంపూర్, బద్దిపడగ శివారులో బుధవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బద్దిపడగ దగ్గరలో రాంపూర్ క్రాసింగ్ శ్రీనిధి రైస్‌మిల్ వద్ద కారు, బైక్ ఢీకొన్నాయి. దాంతో కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయి.. పక్కనున్న కాలువలో పడిపోయింది. ఈ ఘటనలో కే.రవి, ముక్కెర ఐలయ్య, జక్కుల మమత అక్కడిక్కడే మృతి చెందారు. మృతులు బద్దిపడగ, నాగరాజుపల్లి, దుద్దెడ గ్రామాలకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. అయితే కారు డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతోనే ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు ప్రాథమిక అంచనా వేశారు. కాగా కారులో ఉన్న ఇద్దరు, బైక్ ఉన్న ఒకరు మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఎస్ఐ భాస్కర్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పలు గ్రామాల్లో సీసీ రోడ్డు పనులను ప్రారంభం



నవతెలంగాణ-మునిపల్లి

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలతో మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో రూ.10 లక్షలు, పెద్ద గోపులారంలో రూ. 5లక్షలు, గొర్రెగట్టులో రూ.5లక్షలు, పోల్కంపల్లిలో రూ. 5 లక్షలు, లింగంపల్లిలో 5 లక్షలతో సీసీరోడ్డు పనులను బుధవారం మాజీ ఎంపీపీలు రాజేశ్వర్ రావు, రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత బీ ఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పలు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అనంతరం ఇబ్రహీంపూర్ గ్రామంలో నీటి సమస్య ఉండకూడదనే ఉద్దేశంతో రెండో వార్డులో మినీ ట్యాంకును ప్రారంభించినట్టు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరి నందన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వెంకట లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసి మనోహర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ అలీ, నాయకులు అశోక్, గుడ్డు పటేల్ తదితరులున్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్ష

నవతెలంగాణ-మునిపల్లి



మండలంలోని బుదేరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష బుధవారం ప్రశాంతంగా జరిగింది. మొదటిరోజు 303 విద్యార్థులు ఫస్టియర్ పరీక్షలు రాయాల్సి ఉండగా.. 297 మంది హాజరయ్యారని.. 6 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ రమేష్ తెలిపారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, పరీక్షను సీసీ కెమెరాల నిఘాలో నిర్వహించినట్టు చెప్పారు. కాగా పరీక్ష కేంద్రం వద్ద స్థానిక ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.



**జిన్నారం :** మండల కేంద్రమైన జిన్నారంలో బుధవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మొదటి రోజు కావడంతో స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థుల కోలాహలం కనిపించింది. సదరు పరీక్ష కేంద్రంలో స్థానికంగా గల గిరిజన గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు, స్థానికంగానే గల కస్తూర్బా కళాశాల విద్యార్థులు, అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు హాజరయ్యారు. కాగా ఈ పరీక్షా కేంద్రంలో 206 మంది విద్యార్థులకు గాను మొదటిరోజు 17మంది గైర్హాజరైనట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగమణి తెలిపారు.

## అక్షయ పాత్ర ఫౌండేషన్‌ను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి

- సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్.వి.రమణ

నవతెలంగాణ-కంది



నిస్వార్థంగా సేవ చేస్తున్న అక్షయ పాత్ర ఫౌండేషన్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలని సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్.వి.రమణ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పోషకాహార లోపాలను తగ్గించేలా మంచి పౌష్టికాహారాన్ని అందిస్తున్న అక్షయపాత్ర సేవలను అభినందించారు. తెలంగాణలో అక్షయ పాత్ర ఫౌండేషన్ ప్రస్థానం ప్రారంభించి 15ఏండ్ల మైలురాయిని చేరుకున్నది. ఈ నేపథ్యంలో బుధవారం సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా మండల కేంద్రంలోని అక్షయపాత్ర మెగా కిచెన్‌ను సందర్శించి.. రెండు రైస్ మిషన్లను ప్రారంభించారు. అనంతరం మెగా కిచెన్‌లో వండే విధానాన్ని పరిశీలించారు.ఈ సదర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అక్షయ పాత్ర ఫౌండేషన్ మంచి లక్ష్యంతో సమాజానికి అందిస్తున్న సేవల గురించి ప్రస్తావిస్తూ అభినందించారు. హరితవిప్లవం సాగు భూవుల ఉత్పాదకతను పెంపొందించినప్పటికీ, మన యువ తరంలో పోషకాహార లోపాలు మొదలైన సమస్యలను నేటికీ గమనిస్తూనే ఉన్నామన్నారు. అక్షయ పాత్ర వంటి నిస్వార్థ సేవా సంస్థల సహకారం పేద విద్యార్థుల సమతుల్య పోషకాహారాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అక్షయ పాత్ర ఫౌండేషన్ వంటి సంస్థలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తూ ముం దుకు నడిపించాలన్నారు. అక్షయపాత్ర ఫౌండేషన్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలన్నారు. అక్షయపాత్ర ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మెన్ మధు పండిత్ దాసుల మాట్లాడుతూ.. తెలంగాణలో ఈ పదిహేనేళ్ల ప్రయాణం ఒక మైలురాయి మాత్రమే కాదని.. ఇది సామూహిక సంకల్ప శక్తికి నిదర్శనమన్నారు. ఇవాళ ఈ కార్యక్రమం కేవలం మనం అందించే ఆహారం గురించి మాత్రమే కాదని, వికసించిన పసి మనసులు, సాధికారత వైపు అడుగులు వేస్తున్న రేపటి పౌరుల గూర్చి చేస్తున్న సేవ విజయం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ట్రస్టీ, ప్రాంతీయ అధ్యక్షుడు సత్యగౌర చంద్రదాస్, వివిధ గవర్నమెంట్ స్కూల్ స్టూడెంట్స్, టీచర్లు అక్షయపాత్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయికోడ్ నూతన ఎంపీపీగా మొగులప్ప



నవతెలంగాణ-రాయికోడ్

రాయికోడ్ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ)గా సిరిగాపురం మొగులప్ప ఎన్నికయ్యారు. ఎంపీపీ సమావేశ మందిరంలో ఆర్డీఓ రాజు, ఎన్నికల అధికారిణి నాగలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నూతన ఎంపీపీని ఎన్నుకున్నారు. గతంలో ఎంపీపీగా పని చేసిన వెంకట్‌రావు పాటిల్ మృతి చెందడంతో.. ఆ పదవి ఖాళీ అయింది. దాంతో వైస్ ఎంపీపీ మమత అశోక్ ఇన్‌ఛార్జి ఎంపీపీగా ఇప్పటి వరకు కొనసాగారు. ఈ నేపథ్యంలో బుధవారం నూతన ఎంపీపీ ఎన్నిక కోసం ఓటింగ్ నిర్వహించారు. అయితే రాయికోడ్ ఎంపీటీసీ మొగులప్పను బీఆర్ఎస్ సింగీతం ఎంపీటీసీ నిరంజన్, హస్నాబాద్ ఎంపీటీసీ సారా మమత అశోక్‌ను కాంగ్రెస్ పార్టీ పీపడ్‌పల్లి ఎంపీటీసీ కృష్ణ బలపరిచారు. ఈ సమావేశానికి 11 మంది ఎంపీటీసీ సభ్యులు హాజరు కాగా.. మొగులప్పకు ఐదుమంది బీఆర్ఎస్ ఎంపీటీసీలు మద్దతు తెలిపగా, మమతకు నలుగురు మద్దతు పలికారు. మెజారిటీ సభ్యులు మొగులప్పకు మద్దతు తెలపడంతో ఎంపీపీగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారిని నాగలక్ష్మి ధ్రువీకరించారు. ధ్రువీకరణ పత్రాన్ని అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎంపీపీ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎంపీపీ మాట్లాడుతూ.. తనకు మద్దతు తెలిపిన ఎంపీటీసీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి దశలో తీర్చిదిద్దుతానన్నారు. ఎస్ఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.ఎం రఫీ, ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులు మమత, వీణారాణి, నవనీత, సత్యమ్మ, శంకరమ్మ, లక్ష్మీ, పండరీ, శివ కుమార్ పాటిల్, నిరంజన్, కృష్ణ, కో అప్షన్ సభ్యులు అబేద్ అలీ పాల్గొన్నారు. జహీరాబాద్ డీఎస్పీ మోహన్ రెడ్డి, సీఐ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సూరారం చెరువు తూము డోర్‌కు మరమ్మతులు చేపట్టాలి

- 100 ఎకరాల వరి పంటను ఎండకుండా చూడాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు డిమాండ్

నవతెలంగాణ-సదాశివపేట



మండలంలోని సూరారం, తంగడపల్లి చెరువు తూము డోరు చెడిపోవడంతో.. ఆ చెరువు కింద ఉన్న 100 ఎకరాల వరిపొలం ఎండిపోయేటువంటి పరిస్థితి ఉన్నదని.. కాబట్టి ఆ తూము డోర్‌ను వెంటనే బాగు చేయించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నర్సిములు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో చెరువు తూము, కాలువలను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ.. తూము డోరు చెడిపోయి 20 రోజులైనా సంబంధిత అధికారులు ఎందుకు మరమ్మతులు చేయడం లేదని ప్రశ్నించారు. సంబంధిత తహసీల్దార్, ఇరిగేషన్ అధికారులను కలిసి 20 రోజులైనా సమస్య పరిష్కరం కాలేదన్నారు. డోర్ దెబ్బతినడంతో నీళ్లు వృథాగా పోతన్నాయని.. వెంటనే తూము డోర్‌ను రిపేర్ చేయాలన్నారు. రిపేర్ చేయకపోతే ఆ చెరువు కింద ఉన్న 100 ఎకరాల వరిపొలం ఎండిపోయే పరిస్థితి ఉన్నదన్నారు. పైగా వేసవికాలం వస్తున్నందున చెరువు నుంచి నీళ్ల మొత్తం తగ్గితే పైనున్న బోర్లలో కూడా నీళ్లు తగ్గి గ్రామాలకు మంచినీటి కరువు ఏర్పడే పరిస్థితి ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే తూము డోర్‌ను మరమ్మతు చేయాలని లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి టి. ఏషోబు, రైతు సంఘం మండల కార్యదర్శి టి. భూషణం, రైతులు లింగం, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న నగేష్ షెట్కార్

నవతెలంగాణ-కల్హేర్



మండలంలోని మార్డి గ్రామానికి చెందిన అంజయ్య కూతురి వివాహం కామారెడ్డి జిల్లా మండల కేంద్రమైన పిట్లం గ్రామ సిటీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే జహీరాబాద్ మాజీ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ సోదరుడు, ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షెట్కార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీజీ లక్ష్మీనారాయణ ముదిరాజ్, నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైడెంట్ వేలంపాటలో 'జీరో బిడ్స్'

- బిడ్‌లో పాల్గొనడానికి ఎవ్వరు కూడా ఆసక్తి చూపని వైనం
- కలెక్టర్‌కు చేరిన నివేదిక
- బకాయిలో రూ.5 కోట్ల చెల్లింపులు.. మిగిలింది వచ్చే సోమవారం వేస్తాం : డైరెక్టర్ ఖిజర్ యాపై

నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని ట్రైడెంట్ చక్కర పరిశ్రమ రైతులకు రూ.7.38కోట్ల బకాయిలను చెల్లించడంలో జాప్యం చేసినందుకు ప్రభుత్వం పరిశ్రమను వేలంపాట వేయడానికి నిర్ణయించింది. ఈ క్రమంలో బుధవారం పరిశ్రమ ఎదుట క్రేన్ కమిషనర్ ఆధ్వర్యంలో అధికారులు టెంట్ వేసుకుని వేలంపాటను నిర్వహించారు. అయితే ఈ వేలంపాటలో పాల్గొనడానికి ఏ ఒక్కరు కూడా ఆసక్తి చూపకపోగా.. కనీసం ఆ పరిశ్రమ వద్దకు కూడా రాలేదు. ఒక్క బిడ్ కూడా రాకపోవడంతో సదరు నివేదికను కలెక్టర్‌కు పంపినట్టు క్రేన్ కమిషనర్ రాజశేఖర్ తెలిపారు.



రూ.7.38కోట్ల బకాయిలో రూ.5కోట్లు చెల్లింపు

చెరకు రైతులకు బకాయి ఉన్న రూ.7.38 కోట్లలో రూ.5 కోట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ సమక్షంలో పరిశ్రమ డైరెక్టర్ ఖిజర్ యాపై చెల్లించారు. అంతేకాకుండా మిగిలిని బకాయిని వచ్చే సోమవారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అయితే పరిశ్రమ వేలంపాటకు సంబంధించి గతంలోనే తేదీని నిర్ణయించడంతో.. అందుకు అనుగుణంగా బుధవారం వేలంపాట నిర్వహించారు.

## దేశ సంపద పెట్టుబడిదారులకు దారాదత్తం

**ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బీజేపీ సర్కార్**

**సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్**

నవతెలంగాణ-సదాశివపేట



కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కొద్దిమంది బడా కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెడుతూ.. సామాన్య నిరుపేద ప్రజల పొట్టకొడుతున్నదని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా సదాశివపేట పారిశ్రామిక ప్రాంతంలో ప్రజల నుంచి సేకరించిన 10000 సంతకాలను సీఐటీ యూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్‌కుమార్ బుధవారం మల్లికార్జున్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మిక, రైతు, కూలీల సమస్యలను పరిష్కరించడంలో బీజేపీ సర్కార్ విఫలమైంద న్నారు. ఏండ్ల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదా రులకు అనుకూలంగా మారుస్తూ నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని మండిపడ్డారు. దేశ సంపదను కొద్దిమంది పెట్టుబడుదారులకు దారాదత్తం చేస్తోందన్నారు. ఈ తొమ్మిదిన్నర ఏండ్లలో రూ.19.50 లక్షల కోట్లు పెట్టుబడిదా రులకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం రాయితీలు ఇచ్చిందన్నారు. ప్రపంచంలోని 125 దేశాల్లో ఆకలి ఇండెక్స్‌లో భారత్ 11వ స్థానంలో ఉన్నదన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని ఏండ్లైనా.. ఇప్పటికీ ఆకలి కేకలతో దేశం ఉండడం సిగ్గుచేటన్నారు. తక్షణమే కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు విడనాడాలన్నారు. లేనియెడల సరియైన సమయంలో వారికి ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. సదాశివపేట ప్రాంతంలో రైతు, కార్మిక కుటుంబాల నుంచి పదివేల సంతకాలు సేకరించడం శుభపరిణామమన్నారు. ఈ పదివేల సంతకాలను కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. ఈ సంతకాలు స్వీకరించిన సీఐటీయూ సదాశివపేట కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.మల్లేశం, జీ.సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజయ్య, వి. ప్రవీణ్ కుమార్, జిల్లా నాయకులు మైపాల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం





నవతెలంగాణ-జహీరాబాద్

స్థానిక శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు ఎంతో చక్కగా పాఠాలు బోధించారు. డీఈఓగా గాయత్రి, ఎంఈఓగా ఐశ్వర్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా గౌతమ్, ఉపాధ్యాయులుగా అఖిల మేఘన, ప్రత్యూష, నందీశ్వర్ రెడ్డి, విశాల్, అక్షయ్, వర్ధన్, విశాల్, సుమిత్ రామ్, రాథోడ్‌లు వ్యవహిరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల తరఫున బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల్లో నైపుణ్యం, చైతన్యాన్ని పెంపొందించేందుకు స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించినట్టు మాణిక్ ప్రభు పాఠశాల ప్రిన్సిపల్ వెంకటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం అరుణ, స్వరూప, నాగలక్ష్మి, కల్పన, అనిత, సునీత, సువర్ణ, సోని, రాజేశ్వరి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

**కంది :** మండలంలోని చేరియాల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం స్వయం పాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పదో తరగతి విద్యార్థులుగా ఉపాధ్యాయులుగా మారి ఇతర తరగతుల విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా హరిరాం, డీఈఓగా సాయిచరణ్‌రెడ్డి, ప్రధానోపాధ్యా యురాలుగా కీర్తన వ్యహరించారు. ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య అభినందిం చారు. ఉత్తమంగా బోధించిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను సంబురంగా నిర్వహించారు. విద్యార్థులు అనేక సైన్స్ ప్రాజెక్టులు, మోడళ్లు ప్రదర్శించారు. మూఢ నమ్మకాలపై విద్యార్థులు చేసిన స్కిట్ ఎంతో విజ్ఞానదాయకంగా ఉన్నది. సైన్స్, క్విజ్‌తో పాటు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్ మోహన్ రెడ్డి, స్వప్న, లక్ష్మయ్య, సోమశేఖర్, రాజు, సంజీవులు,మీనాక్షి, నిర్మల, నర్సింలు, ధన్ రాజ్, నాగేందర్,శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన బల్లెపు భూమయ్య కుమారుడి ఎంగేజ్మెంట్ కార్యక్రమం బుధవారం అన్నారం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కల్హేర్ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, కృష్ణాపూర్ సర్పంచ్ కిష్టారెడ్డి, ఎంపీటీసీ అంజయ్య సాగర్‌తో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మెన్ రామ్‌రెడ్డి, డైరెక్టర్



రాములు, కల్హేర్ సర్పంచ్ బాలయ్య, ఫోటో స్టూడియో పండరి, సొసైటీ సెక్రటరీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల జగ్గారెడ్డి చేతులమీదుగా చలివేంద్రం ప్రారంభోత్సవం



**నవతెలంగాణ-సంగారెడ్డి**

సంగారెడ్డి పట్టణంలోని అస్తాబల్ గ్యాస్ గోదాం వద్ద జానీబాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి రిబ్బన్ కట్‌చేసి బుధవారం ప్రారంభించారు. ఆమెను జానీబాయ్ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.. జానీబాయ్ గ్యాస్ సిలిండర్లు సప్లయి చేస్తూ తనకు వచ్చిన ఆదాయంలో నుండి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు. సామాజిక స్పృహను ప్రతీ ఒక్కరూ కలిగి ఉండాలన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాల వీరయ్య, సాంబశివరావు, అక్షయ్ కుమార్, నరేష్ సురేష్ సాయి నాగరాజ్ ఆబిద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డుకు శంకుస్థాపన



**నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్**

నారాయణఖేడ్ మండలం నంలిమేట్‌లో రూ.5 లక్షల ఉపాధి నిధుల కింద సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి బుధవారం భూమిపూజ, శంకుస్థాపన చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తమ ప్రభుత్వమిచ్చిన ఆరు గ్యారంటీల్లో నాలుగింటినీ ఇప్పటికే అమలు చేస్తున్నామన్నారు. మిగిలిన వాటిని కూడా అమలు చేసి తీరుతామన్నారు. ఖేడ్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తనయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ చౌహన్, అవుటి శంకర్, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, పార్టీ గ్రామ నాయకులు పండరి, అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**నవతెలంగాణ-కల్హేర్**

నిజాంపేట్ మండలంలోని నాగన్ కుంటతండాకు చెందిన కిషన్ నాయక్ కూతురు రేణుక, నారాయణఖేడ్ మండలంలోని తుర్కపల్లి తాండాకు చెందిన అమృత హాస్పిటల్ యజమాని సంగ్రామ్‌ల వివాహం బుధవారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాబ్యానాయక్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుర్గారెడ్డి, నాయకులు ప్రశాంత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## టైలర్స్ డే సందర్భంగా పండ్లు పంపిణీ

**నవతెలంగాణ-జోగిపేట**

అందోల్ జోగిపేట పురపాలక సంఘంలో బుధవారం టైలర్స్ డే సందర్భంగా అందోల్ జోగిపేట మేరుసంఘం ఆధ్వర్యంలో జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేరుసంఘం డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ రమేష్, అధ్యక్షులు శ్రీనివాస్, సభ్యులు జి.శ్రీనివాస్, తాళ్ల శ్రీనివాస్, మహేందర్, జోగినాథ్, ప్రభాకర్, శివయ్య, నందు, శ్రీకాంత్, సంగమేశ్వర్, పవన్‌కుమార్, రాఘవేంద్ర, నర్సింలు, ఆంజనేయులు, భరత్, శివకుమార్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



## ఊట్ల మత్స్య భవనానికి లక్ష విరాళం

**నవతెలంగాణ-జిన్నారం**

మండలంలోని ఉట్ల మత్స్యశాఖ భవన నిర్మాణానికి ఎల్లమ్మగూడ మాజీ సర్పంచ్ రవీందర్ బుధవారం లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని విరాళంగా అందించినట్లు ఊట్ల మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు సుంకరబోయిన మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్‌ను సంఘం ప్రతినిధులు ప్రత్యేకంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బొగురు సత్యనారాయణ, పూజారి రాజు ,బొగురు మల్లేష్, పూజారి పెద్ద శ్రీను బూషి గారి కృష్ణ, పూజారి చిన్న శ్రీనివాస్, బూషిగారి బిక్షపతి, బొగురు శ్రీనివాస్, సుంకరబోయిన బోయిన మహేష్ బృందం పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న జెడ్పీటీసీ

**నవతెలంగాణ-కల్హేర్**

పెద్దశంకరంపేట మండలంలోని రామోజీపల్లి గ్రామానికి చెందిన పేట మండల సోషల్ మీడియా అధ్యక్షులు దారబోయిన రమేష్ వివాహం బుధవారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి కల్హేర్ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, సర్పంచ్ కిష్టారెడ్డి, ఎంపీటీసీ అంజయ్య సాగర్‌తో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ రామిరెడ్డి, బీఆర్ఎస్ కృష్ణాపూర్ అధ్యక్షులు రాములు, శంకర్ పాల్గొన్నారు.



## వేతనాలు ఇప్పించండి సారూ..

**నవతెలంగాణ-మునిపల్లి**

మూడు నెలలుగా జీతాలు రావడం లేదని దాంతో కుటుంబ పోషణ భారంగా మారిందని.. వెంటనే తమ పెండింగ్ వేతనాలు ఇప్పించాలంటూ ఇబ్రహీంపూర్ పారిశుధ్య కార్మికులు ఎంపీడీఓ హరి నందన్‌రావును కోరారు. దాంతో ఎంపీడీవో స్పందిస్తూ.. కార్మికులు ఆందోళన చెందొద్దని వారి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జీతాలు రావడం లేదని ఆందోళన చెందకుండా గ్రామంలో పారిశుధ్య ఎప్పటికప్పుడు చేపట్టాలని కోరారు. అదేవిధంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండేందుకు పంచాయతీ సెక్రెటరీ రవికుమార్ పరిశీలించాలని ఆదేశించారు.

## రాళ్లకత్వలో జ్యోతిర్లింగ మహా పడిపూజ



**నవతెలంగాణ-జిన్నారం**

మండల పరిధిలోని రాళ్లకత్వ గ్రామంలో బుధవారం నిర్వహించిన జ్యోతిర్లింగ మహాపడిపూజ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్ బృందం ముఖ్య అతిథిగా హాజరై.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులుగౌడ్, అనిల్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు శెట్టి శివరాజ్, ఆంజనేయులు, రామకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, శేఖర్‌రెడ్డి, శివమాల ధార భక్తుల బృందం పాల్గొన్నారు..

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం















**నవతెలంగాణ-ఐడీఏబొల్లారం**

బొల్లారం మున్సిపల్ పరిధిలోని సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో బుధవారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్‌చెరు నియోజ కవర్గ కాంగ్రెస్ నేత, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మెన్ అంతి రెడ్డిగారి అనిల్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఉత్తమ ప్రతిభను కనపరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపి నగదు బహుమానాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముందుగా అందరికీ జాతీయ విజ్ఞాన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ సంవత్సరం విద్యార్థులలోని మా నసిక విజ్ఞానాన్ని పెంపొదించుటకు ఇటువంటి కార్యక్ర మా లను నిర్వహించడం చాలా అవసరమన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరావు, కాంగ్రె స్ పార్టీ సీనియర్ నాయకులు తూపల్లి రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి :** సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్‌లో గల సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం, 'స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్ -2' కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతీ మాతా, డాక్టర్ సర్ సి.వి.రామన్ చిత్రపటాల ఎదుట జ్యోతి ప్రజ్వలన గావించి, పటాలను పూలమాలలతో అలంకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సెయింట్ ఆం థోనీస్ విద్యాసంస్థల అధినేత సాల్మన్‌రెడ్డి మాట్లాడుతూ.. 1928లో డాక్టర్.సర్ సి.వి.రామన్ 'రామన్ ఎఫెక్ట్'ని కనుగొన్న జ్ఞాపకార్థం భారతదేశంలో ప్రతీయేడు ఫిబ్రవరి 28న 'జాతీయ సైన్స్ దినోత్సం' జరుపుకుంటామన్నారు. ఈ శాస్త్రీయ ఆవిష్కరణ 1930లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతిని సంపాదించి పెట్టిందన్నారు. జాతీయ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విజేత లకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ ఈ.కరుణాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అరుణారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ హెడ్ జయబాలరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ.విజయ కుమార్‌రెడ్డి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంగారెడ్డి పట్టణంలోని న్యూ బస్టాండ్ వద్ద గల నారాయణ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం, అకాడమిక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా రూపొందించిన వివిధ సైన్స్ సంబంధిత ప్రయోగాలను నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల జీఎం.గోపాల్ రెడ్డి, ఏజీఎం వల్లి కుమార్, ప్రిన్సిపల్ లక్ష్మణ్, కోఆర్డినేటర్స్ అకాడమిక్ అశోక్ రాజ్, వైస్ ప్రిన్సిపల్ తేజస్విని, శ్వేత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**న్యాల్‌కల్ :** మండలంలోని రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా విద్యార్థులు ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఈఓ మారుతీ రాథోడ్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యం వెలికి తీయడానికి సైన్స్ ఫెయిర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మారుతి రాథోడ్, కాంప్లెక్స్ హెచ్‌ఎం వెంకటేశం, సఫియా సుల్తానా, ఎంపీటీసీ నల్లవల్లి మల్లిక, మాజీ సర్పంచ్ కుతుబుద్దీన్, గ్రామ నాయకులు, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**జోగిపేట :** జోగిపేట కేంబ్రిడ్జ్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు వివిధ రకాల ప్రయో గాలను తయారుచేసి ప్రదర్శించారు. విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను పాఠశాల విద్యార్థులు తిలకించారు. పాఠశాల కరస్పాం డెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, డైరెక్టర్ గోపాల్ రెడ్డి లు స్వయంగా పరిశీలించి విద్యార్థులను అభినందించారు. చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ప్రయోగాలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

**జహీరాబాద్ :** జహీరాబాద్ పట్టణంలోని మూసనగర్ కాలనీలోని సనా పబ్లిక్ స్కూల్లో బుధవారం జరిగిన జాతీయ సైన్స్ డే కార్యక్రమనికి సామాజిక సేవకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు ఇంతటి చక్కటి ప్రదర్శనను కనబర్చడంలో ఉపాధ్యాయుల చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మొహమ్మద్ ఆసిఫ్, స్కూల్ అసిస్టెంట్ అబ్దుల్ సమద్ కోహిర్, సయ్యద్ మహెబూబ్ అలి, పబ్బతి సంతోష్ కువ హార్, అబ్దుల్లా సిద్దిఖీ, శేకపూర్ సిఏ అబ్దుల్ మాజిద్, మొహమ్మద్ సైఫ్, అసద్ బిన్ సయీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫస్ట్ ఇయర్ పరీక్షకు 95.78 శాతం హాజరు

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**నవతెలంగాణ-సంగారెడ్డి**

బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షకు 95.78 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మొదటిరోజున సంగారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు), శ్రీతేజ ప్రయివేట్ కళాశాలను తాను స్వయంగా వెళ్లి పరిశీలించినట్టు చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. మొదటిరోజు జరిగిన పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 18,780 మందికి గాను 17,988 మంది హాజరయ్యారని.. 792 మంది ఆబ్సెంట్ అయ్యారన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించామన్నారు. సెంటర్‌ల వద్ద విద్యార్థులకు హెల్త్ క్యాంపులు కూడా ఏర్పాటు చేశామన్నారు. కాగా మొదటిరోజు ఇంటర్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందన్నారు. కలెక్టర్ వెంట ఇంటర్మీడియట్ అధికారి గోవింద్ రామ్, తహశీల్దార్ దేవదాస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సునీత ఉన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అధికారులంతా సిద్ధంగా ఉండాలి

- మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్‌లో

**ఎస్పీ చెన్నూరి రూపేష్**

**నవతెలంగాణ-సంగారెడ్డి**




రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలీస్ అధికారులంతా సిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సూచించారు. క్రైమ్ రివ్యు మీటింగ్‌లో భాగంగా బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నెల వారి నేరసమీక్షా సమావేశం ఏర్పాటు చేసి, వివిధ పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో (అండర్ ఇన్వెస్టిగేషన్) ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి, నేరస్తులను న్యాయస్థానం ముందు హాజరుపరచాలని ఎస్‌హెచ్‌ఓలకు సూచనలు చేశారు. ఎన్‌బీడబ్ల్యూఎస్ ఎగ్జిక్యూషన్, మిస్సింగ్ కేసుల్లో ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ప్రతీ కేసులో ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, యూఐ కేసులు పరిమిత లిమిట్స్‌లో ఉండాలని సూచించారు. వచ్చే నెల 9న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌లో వీలైనన్నీ ఎక్కువ కేసులు పరిస్కారమయ్యే విధంగా చూడాలన్నారు. ఎస్‌హెచ్‌ఓలు తమ, తమ ఏరియాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం రానున్న పార్లమెంట్ ఎలక్షన్స్‌ను దృష్టిలో ఉంచుకొని పోలీస్ అధికారులు, సిబ్బంది 24/7 అందుబాటులో ఉండాలన్నారు. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి ఎన్నికల కమిషన్ ఆధీనంలో విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. సిబ్బంది ఎవ్వరూ కూడా విధినిర్వాహణలో అలసత్వం చూపొద్దన్నారు. గత ఎన్నికల్లో జరిగిన లోపాలను అధిగమించి, పక డ్బందీగా ఎన్నికలు నిర్వహించుకునేలా అధికారులు అందరు కృషి చేయాలన్నారు. స్టేట్ బోర్డర్ చెక్‌పోస్ట్, ఇతర జిల్లాలతో సరిహద్దు చెక్‌పోస్ట్ లతో పాటు ఎస్‌హెచ్‌ఓలు తమ తమ ఏరియాల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టి ఎలాంటి అక్రమ రవాణాకు తావులేకుండా చూడాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావు, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ బి.రమేష్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ భాస్కర్, ఎలెక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కృష్ణ, సీఐలు, ఎస్ఐలు, రైటర్స్ పాల్గొన్నారు.

## అభివృద్ధిలో జహీరాబాద్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా



**నవతెలంగాణ-జహీరాబాద్**

అభివృద్ధిలో జహీరాబాద్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు బుధవారం ఎమ్మెల్యేను కలిశారు. అందులో కొందరు ఆహ్వాన పత్రికలు అందజేయగా.. పలువురు సంక్షేమ సంఘం నాయకులు కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై, రంజాన్ పండుగ సందర్భంగా పండుగకు మౌలిక సదుపాయాలు కల్పించాలని మైనార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. పండుగలు ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## గ్రామాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**నవతెలంగాణ-పుల్కల్**

గ్రామాలభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని డీసీసీబీ మాజీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు. పుల్కల్ మండల పరిధిలోని గొంగులూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.20 లక్షలతో పలు వీధుల్లో సీసీరోడ్లను బుధవారం ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తమది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్న దన్నారు. అందోల్ నియోజకవర్గంలో ఎప్పుడూ జరగని అభివృద్ధి పనులను.. తమ నేత దామోదర రాజనర్సింహ ప్రత్యేక శ్రద్ధ వహించి చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, యూత్ అధ్యక్షులు నర్సింలు, ఎన్ఎస్‌యూఐ మండల యూత్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, పల్లె కిష్టయ్య, గోపాల్‌రెడ్డి, పుల్కల్ మండల్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.రజాక్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఖేడ్ మున్సిపల్ చైర్మెన్‌గా స్వరూప్ షెట్కార్

**వైస్ చైర్మెన్‌గా దారం శంకర్..**

**నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్**

నారాయణఖేడ్ మున్సిపల్ నూతన చైర్మెన్‌గా ఆనంద స్వరూప్ షెట్కార్, వైస్ చైర్మెన్‌గా దారం శంకర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో బుధవారం 11 గంటలకు నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో కౌన్సిలర్లు ఓటింగ్‌లో పాల్గొని వారిద్దరినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మన్ ఎన్నికైన సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుంచి సాయిబాబా ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. నూతన చైర్మెన్, వైస్ చైర్మెన్‌లను డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీ సురేష్ కుమార్, మాజీ సర్పంచ్ అప్పారావు సెట్కార్, కౌన్సిలర్లు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుప డాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని.. తాము హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో నాలుగింటిని ఇప్పటికే అమలు చేస్తున్నామని.. మిగతా వాటిని కూడా అమలు చేసి తీరుతామన్నారు. నూతన చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్,వైస్ చైర్మన్ దారం శంకర్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే సహకారంతో నారాయణఖేడ్ మున్సిపాల్టీని అభివృద్ధి పరుస్తామన్నారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నం దుకు మున్సిపల్ కౌన్సిలర్లకు, ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి వసంత కుమారి, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, కౌన్సిలర్లు వివేక్, రాజేష్ చౌహన్, నర్సింలు, లక్ష్మీశేత్కర్, సంధ్యారాణి, సవిత, కవిత, ఫరానా బేగం, శేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అప్పారావు శేట్కార్, శ్రీనివాస్, పండరి రెడ్డి, ముంతాజ్, షాదుల్లా, తాయర్, సుబ్బుర్, అశోక్ గౌడ్, సంజీవరెడ్డి, అశోక్ రెడ్డి, అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**నవతెలంగాణ-జిన్నారం**

మండల కేంద్రమైన జిన్నారంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుధవారం పాలాభిషేకం చేశాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎలక్షన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపీటీసీ-1 కోరబోయిన లావణ్య నరేష్, జిన్నారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యనగండ్ల నరేందర్, యువనేత నరేష్, పల్నాటి భాస్కర్, కోటేష్ గౌడ్, గోకర్ వెంకటేష్, గొర్ల యాదయ్య, ఎర్రవాలి ప్రవీణ్, రొయ్యపల్లి రవి ,మల్లేష్ యాదవ్, బాల్ రెడ్డి, పోచమ్మల స్వామి, నరేష్ చారి, అనిల్, రంజిత్, దిలీప్ యాదవ్, యాదమ్మ ఎల్లమ్మ, బాలమ్మ, లక్ష్మీ, కొంపల్లి యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ చొరవతో చెత్త తొలగింపు



**నవతెలంగాణ-రామచంద్రాపురం**

భారతినగర్ డివిజన్‌లోని మాక్స్ సొసైటీ కాలనీ వద్ద భేల్ సంస్థకు వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా గత కొన్ని రోజులుగా చెత్తాచెదారం నిండి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న విషయాన్ని కార్పొరేటర్ సింధు ఇటీవల జరిగిన జీహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించారు. చెత్తాచెదారాన్ని తీసుకుపోయే వాహనాలను గత రెండు నెలలుగా తగ్గించడంతో చెత్త అలాగే పేరుకుపోయి ఇబ్బందులు కలుగుతున్నాయని కౌన్సిల్‌లో మేయర్ మరియు అధికారుల దృష్టికి కార్పొరేటర్ తీసుకురావడంతో.. అందుకు స్పందనగా బుధవారం జిహెచ్ఎంసి అనుబంధ రాంకీ సంస్థకు ప్రభుత్వం చెత్తను తీసుకుపోయే ఆర్ఎఫ్‌సి వాహనాన్ని భారతినగర్ డివిజన్‌కు అందించింది. దాంతో మ్యాక్స్ సొసైటీ భేల్ సంస్థకు పోయే రోడ్డు ఇరువైపులా ఉన్న చెత్తచెదారాన్ని ఆర్ ఎఫ్ సి వాహనంతో తరలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభు త్వం స్పందించి నాలుగు టిప్పర్లు చెత్త తీసుకుపోయే సామర్థ్యం ఉన్న ఆర్ఎఫ్సి వాహనాన్ని భారతినగర్ డివిజన్‌కు పంపించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాంకీ సర్కిల్ ఇన్చార్జి సుమన్, సూపర్వైజర్ అనిల్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీస్తుంది



**నవతెలంగాణ-నార్సింగి**

జాతీయ సైన్స్‌డే సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మురళి మోహన్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతో దోహద పడుతుందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సృజనాత్మకత పెంపొందించుకుంటే వారి బంగారు భవిష్యత్తుకి ఎంతో దోహద పడుతుందన్నారు. నేటి విద్యార్థులే రేపటి వైజ్ఞానికులు అవుతారన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక నమూనాలను సైన్స్ ఫెయిర్‌లో పరిశీలించి, వాటిని తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. అనంతరం సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులకు సహకరించిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దీప, స్వప్న, శివ రాములు, లావణ్య, పాఠశాల ఎంఎన్ఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విష్ణు పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం



**నవ తెలంగాణ-నర్సాపూర్**

నర్సాపూర్ పట్టణ సమీపంలోని విష్ణు ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న విజ్ఞానవేత్త సివి రామన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే సైన్స్ దినోత్సవంలో భాగంగా విష్ణు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు వివిధ రకాల సైన్స్ పరికరాలను తయారుచేసి ప్రదర్శించారు ముందుగా ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జామీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశ్వనాథ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష ప్రశాంతం

**తొలి రోజు 94 శాతం హాజరు**

**నవతెలంగాణ-మెదక్**

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు బుధవారం ప్రశాంత వాతావరణంలో జరిగాయి. తొలి రోజు జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా జనరల్ విభాగంలో 6471 మంది విద్యార్థులకుగాను 6113 మంది విద్యార్థులు, ఒకేషనల్ విభాగంలో 584 గాను 529 విద్యార్థులు హాజరైనట్లు ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. జిల్లాలో మొదటి రోజు హాజరు శాతం 94 నమోదైనట్లు తెలిపారు. ఈ సంవత్సరం నిమిషం నిబంధన అమలులో ఉండటంతో విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. జిల్లాలోని పరీక్ష కేంద్రాలను అదనపు కలెక్టర్ రమేష్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పర్యవేక్షించారు.

## ఇంటర్ పరీక్షకు ఆరుగురు గైర్హాజర్

**నవతెలంగాణ-నార్సింగి**

బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు మొదటి సంవత్సరం ఇంటర్ ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్షతో మొదలయ్యాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. కళాశాలలో మొత్తం తొంబై రెండు మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, పరీక్షకు 86 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆరుగురు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారని కళాశాల సిబ్బంది పేర్కొన్నారు. డీఈసీ సభ్యులు శశిధర్, అశోక్‌లు పరీక్షా కేంద్రాన్ని సందర్శించారని కళాశాల అధ్యాపకులు తెలిపారు.

## మార్చి నుంచి 200 యూనిట్ల ఉచిత కరెంట్ బిల్లు

**ట్రాన్స్కో ఎస్ఈ పి.జానకి రాములు**

**నవతెలంగాణ-మెదక్**



ప్రజాపాలన కార్యక్రమంలో నమోదు చేసుకున్న అర్హులైన గృహ విద్యుత్ వినియోగదారులకు మార్చి నెల నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత బిల్లు జారీ చేయబడుతుందని ట్రాన్స్‌కో ఎస్ఈ పి.జానకి రాములు బుధవారం తెలిపారు. గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలను సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక, ఇంధన, పౌరసరఫరాల శాఖ, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇతర మంత్రుల సమక్షంలో హైదరాబాద్‌లో ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజాపాలనలో నమోదు చేసుకోగా మిగిలిపోయిన వినియోగదారులు ఎవరైనా ఉంటే, తమ అప్లికేషన్స్‌కు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఎలక్ట్రిసిటీ బిల్‌ను జత చేసి ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని రశీదును పొందాలని సూచించారు.

## ఘనంగా జాతీయ సైన్స్ డే



**నవతెలంగాణ-నిజాంపేట**

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో, నస్కల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ డే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నోబెల్ అవార్డు గ్రహీత భారతరత్న సి.వి.రామన్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే వివిధ రకాల ఎగ్జిబిట్స్ తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాగరిక, మహేందర్, ఉపాధ్యాయులు సుచరితరాణి, రవీందర్ రెడ్డి, రవి, శ్రీనివాస్ చారి, అరుణ, అలీ, ఎల్లయ్య, రజిని, మన్మథ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది వివాహిత ఆత్మహత్య

**నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్**



జీవితంపై విరక్తి చెంది వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. హవేలీ ఘనపూర్ ఎస్సై ఆనంద్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ తండాకు చెందిన ముడావత్ సూర్తి (48) మృతి చెందింది. ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఆదివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు గమనించి మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మూడు రోజుల పాటు మృతులతో పోరాడి మరణించిందని, ఆర్థిక ఇబ్బందులతో కుటుంబంలో తరచుగా గొడవలు జరిగేవని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు. హవేలీ ఘనపూర్ ఎస్సై ఆనంద్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వాసవి క్లబ్ యూత్ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు బహుకరణ

**నవ తెలంగాణ - సిద్దిపేట**





వాసవి క్లబ్ యూత్ ఆధ్వర్యంలో శివ శ్రీనాథ్ సౌమ్యల సహకారంతో లహరిక వివాహం సందర్భంగా పుస్తె మట్టలు బహుకరించినట్లు జోన్ చైర్మన్ తుడుపునూరు కృష్ణవేణి, వాసవి క్లబ్ యూత్ ప్రెసిడెంట్ అరవపల్లి హరి కిరణ్‌లు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ తొడుపునూరి రమేష్ పుట్టిన రోజు సందర్భంగా నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కొండూరు సతీష్, మరియాల వీరేశం, శివ సంతోష్, మణి పవన్ పాల్గొన్నారు.

## సంగారెడ్డి ఆర్డీఓగా వసంతకుమారి

**రవీందర్‌రెడ్డి నిమ్జ్ భూసేకరణ అధికారిగా బదిలీ**

**నవతెలంగాణ-సంగారెడ్డి**



సంగారెడ్డి నూతన ఆర్డీఓగా వసంతకుమారి బదిలీపై రానున్నారు. ప్రస్తుతం సంగారెడ్డి ఆర్డీఓగా పనిచేస్తున్న రవీందర్‌రెడ్డి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నిమ్జ్ భూ సేకరణ అధికారిగా పనిచేస్తున్న వసంతకుమారి రానున్నారు. రవీందర్‌రెడ్డిని నిమ్జ్ భూ సేకరణ అధికారిగా బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# నార్లాపూర్-పులిమామిడి బీటీ రోడ్డు వేసేది ఎప్పుడు?

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- వెంటనే బీటీ రోడ్డు వేయాలని ప్రజల వేడుకోలు





**నవతెలంగాణ-నిజాంపేట**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల బాగు కోసం వందల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నప్పటికీ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వలన నార్లాపూర్-పులిమామిడి గ్రామాల మధ్య బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బ తిన్నది. ప్రభుత్వం కోటి యాభై లక్షల రూపాయలు మంజూరు చేసినప్పటికీ. నేటికీ బీటీ రోడ్డు వేయ లేదు. మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామం నుంచి చేగుంట మండలం పులిమామిడి గ్రామం వరకు బీటీ రోడ్డు ఎప్పుడో వేయాల్సి ఉంది. కానీ కాంట్రాక్టర్లు, అధికారుల నిర్లక్ష్యానికి గురై నేటికీ బీటీ రోడ్డు వేయలేకపోయారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిత్యం వందల కొద్ది వాహనాలు ఈ రోడ్డు వెంబడి నడుస్తుంటాయి. హైదరాబాద్, దౌల్తాబాద్, గజ్వేల్, చేగుంట, భువనగిరి యాదగిరిగుట్ట లాంటి పట్టణాలకు నిత్యం వందల కొద్ది వాహనాలు తిరుగుతుంటాయి. వచ్చి పోయే వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ కాంట్రాక్టర్లు ఎందుకు పని చేయడం లేదో అర్థం కావడం లేదంటూ పలువురు పేర్కొన్నారు. కల్వర్టులు కట్టారు కానీ బీటీ రోడ్డు వేయడం మర్చిపోయారు. హైదరాబాద్ వెళ్లాలంటే రజాక్ పల్లి, తిప్పనగుల్ల, కల్వకుంట, వెంకటాపూర్, నార్లాపూర్, గ్రామాల ప్రజలకు దూరం తగ్గి ప్రయాణం సులభతరంగా ఉంటుందంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే నార్లాపూర్-పులిమామిడి గ్రామాల మధ్య వెంటనే బీటీ రోడ్డు వేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## పోడు భూములకు హక్కు పత్రాలివ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు దేవయ్య, మల్లేశం

**నవతెలంగాణ-మెదక్**

జిల్లాలోని భూ సమస్యల పరిష్కారంతో పాటు పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవయ్య మల్లేశం పేర్కొన్నారు. బుధవారం మెదక్ కేవల్ కిషన్ భవన్‌లో పోడు సాగు భూముల ఇళ్ల స్థలాల సమస్యల సాధనకై జరిగిన జిల్లా సదస్సులో మాట్లాడుతూ.. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే జిల్లాలోని సాగు, అడవి భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్తారన్నారు. జిల్లాలో 80 గ్రామాల్లో 13000 మంది రైతులు పోడు భూమి పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. పోడు, లావన్ భూముల పట్టాలు ఇవ్వకుండా గత ప్రభుత్వం కాలయాపన చేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ధరణి రద్దు చేసి భూమాత పేరుతో సమస్యలను పరిష్కారం చేస్తామని చెప్తుందని, అది అమలు చేస్తే బాగుంటుందన్నారు. కానీ ప్రభుత్వం తీరు చూస్తే భూ సమస్యను పరిష్కారం చేసే దిశగా లేదని అర్థమవుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అడవిలో సాగు చేసుకునే పేదలపై కేసులు మోపి జైల్లో పెడుతున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీరు మార్చుకొని పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, జిల్లాలో భూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వచ్చే నెల 4,5 తేదీలలో భూ సమస్యల కోసం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లచ్చ గౌడ్, స్వామి, యాదగిరి, శేఖర్, రామవ్వ, ఒలియోద్దీన్, నయాముద్దీన్, యాదగిరి, ఏసు తదితరులు పాల్గొన్నారు.




## భక్తులతో కిక్కిరిసిపోయిన బగలాముఖి శక్తిపీఠం

- తొలిరోజు అట్టహాసంగా ప్రారంభమైన ప్రథమ వార్షికోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథులుగా శ్రీబ్రహ్మానందం సరస్వతి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, చాగండ్ల బల్వీందర్ నాథ్, నీలం మధు
- భక్తులకు అన్నదానం నిర్వహించిన చాగండ్ల నరేంద్ర నాథ్ కుటుంబ సభ్యులు

**నవతెలంగాణ-నర్సాపూర్**

దేశంలోనే ప్రప్రథమంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మితమై ప్రతినిత్యం భక్తులకు దర్శనభాగ్యం కలిగిస్తూ, తన భక్తులకున్న ప్రతిభంధకాలను తొలగిస్తున్న శ్రీబగలాముఖీ శక్తిపీఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అట్టహాసంగా ప్రారంభయ్యాయి. రెండు రోజుల పాటు సాగనున్న వార్షికోత్సవ వేడుకలలో తొలిరోజు బుధవారం ఉదయం 8 గంటల నుంచి అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్, జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, శాస్త్రుల పురుషోత్తం శర్మ, దర్శనం వెంకన్న శర్మ, సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ సహకారంతో వేదపండితులు ఉదయం ప్రధానాలయంలో జ్యోతి ప్రజ్వలన, గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవచనం, ప్రధాన దేవత స్థాపన, అగ్నిప్రతిష్ఠ, శ్రీబగలాముఖీ మహాయాగం, 108 మంది సుహాసినులతో అమ్మవారికి లక్ష హరిద్రార్చన, మహామంగళనీరాజనం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి పల్లకిసేవ, ప్రదోషపూజ, మంగళనీరాజనం, రాజోపచారపూజ, ఉత్తరనీరాజనం కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించి భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. వార్షికోత్సవ వేడుకలలో ఆల్వాల్ మచ్చబొల్లారంకు చెందిన డాక్టర్ ప్రియాంక ప్రదర్శించిన భరతనాట్యం భక్తులను మైమరపింపజేసింది.



### అమ్మవారికి నూతన పల్లకిసేవ అందజేత

బగలాముఖీ శక్తిపీఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా అమ్మవారి ప్రియభక్తులు, దుబాయ్‌లో నివాసం ఉంటున్న రమ్య-అయ్యప్ప శర్మ దంపతులు తమ స్వంత డబ్బులతో అమ్మవారికి పల్లకిని సమర్పించారు. అయ్యప్ప రమ్య దంపతులను బగలాముఖీ ట్రస్ట్ సభ్యులు అభినందించారు.

### ప్రథమ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న ప్రముఖులు

బగలాముఖీ శక్తిపీఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలలో శ్రీమఠం శ్రీలలితా త్రిపుర సుందరి శ్రీపీఠం పీఠాధిపతులు శ్రీబ్రహ్మానంద సరస్వతి స్వామి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, శ్రీగురుపీఠం ఫౌండర్ చైర్మన్ శివకుమార్ దంపతులు, స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త, జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, రాష్ట్ర నాయకులు నీలం మధు, చాగండ్ల బల్వీందర్ నాథ్, తహసీల్దార్ శ్రీనివాస్ చారి దంపతులు, ఎంపీడీఓ నాగేశ్వర్‌లు పాల్గొన్నారు.



ఆదేవిధ:గా సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్,పిట్ల సత్యనారాయణ,కొడకంచి సుదర్శన్ గౌడ్, రాజా రమణ గౌడ్, సిలువేరి వీరేశం, కల్లూరి వెంకటేష్, తూము కృష్ణారావు,మొలుగు నాగేశ్వరరావు, శ్రీనివాస్ గౌడ్, పవన్ గుప్త, వంజరి కొండల్, లక్ష్మీనర్సయ్య, బాసంపల్లి రామగౌడ్, పోచగౌడ్, పత్రాల దేవేందర్, బొడ్డు నర్సిములు, ముద్దగల్ల రాజు, ఖదీర్, కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, ఒర్రె శ్రీనివాస్ యాదవ్,తిరుపతి రాథోడ్, పత్రాల త్రినేష్ గౌడ్, కొత్తపేట నర్సిములు గౌడ్, పత్రాల రాజు కిషన్, శక్తిపీఠం వేదపండితులు సంతోష్ కుమార్ శర్మ, వివేక్ శర్మ, చరణ్ శర్మ, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

### అన్నదానం నిర్వహించిన చాగండ్ల నరేంద్ర నాథ్

వార్షికోత్సవ వేడుకలకు విచ్చేసిన అమ్మవారి భక్తులందరికి రాష్ట్ర నాయకులు చాగండ్ల నరేంద్ర నాథ్ కుటుంబీకులు తమ స్వంత డబ్బులతో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదానం చేసిన చాగండ్ల కుటుంబీకులను బగలాముఖీ ట్రస్ట్ సభ్యులు అభినందించి, అమ్మవారి భక్తుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి
కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

**నవతెలంగాణ-నర్సాపూర్**



బీఆర్ఎస్ తొమ్మిది సంవత్సరాల పాలనలో నర్సాపూర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అంతంత మాత్రమేనని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్‌లు విమర్శించారు. బుధవారం నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సాపూర్ నియోజకవర్గానికి వచ్చిన నిధులను అప్పటి మంత్రి హరీష్ రావు సిద్దిపేటకు తీసుకు వెళ్లారన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు ఇప్పటికి కనిపిస్తున్నాయి తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేమీ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తూ వస్తుందని ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలలో ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వమని గుర్తు చేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద రూ.11 కోట్లు మంజూరు చేసిందన్నారు మరో రూ.10 కోట్ల స్పెషల్ ఫండ్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం 31 కోట్లు మంజూరు చేసిందని ఆ నిధులతో మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, ఆమె మాటలను ప్రజలు నమ్మవద్దన్నారు. అంతకుముందు నర్సాపూర్ మున్సిపాలిటీలో పలు వార్డులు తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, కౌడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు గౌడ్, సురేష్ నాయక్, రషీద్, ఉదయ్ కుమార్, మల్లేష్ యాదవ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రోహిత్‌ను ప్రశంసించిన గవర్నర్

- తనవంతు సహకారం అందిస్తామని వెల్లడి

**నవతెలంగాణ-మెదక్**



మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సుందరరాజన్ ప్రశంసించారు. తనవంతు సహాయ సహకారాలను ఎల్లప్పుడూ అందిస్తామని వెల్లడించారు. బుధవారం హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో గవర్నర్ తమిళసైను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పట్టాను పొంది వృత్తిని వదిలేసి ప్రజలకు సేవలందించే ఉద్దేశ్యంతో రాజకీయ నిర్ణయం తీసుకోవడం శుభసూచకమని ఎమ్మెల్యే రోహిత్‌ను అభినందించారు. ఎంఎస్ఎస్ఓ స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవలందించి ప్రజల మనస్సు దోచుకోవడంతో పాటు యువ ఎమ్మెల్యేగా గెలుపొందడం రాష్ట్రం గర్వించదగ్గ విషయమన్నారు. రాజకీయంలో ఉజ్వలమైన భవిష్యత్, సమాజంలో ఉన్నతమైన స్థానంతో పాటు మంచి పేరు లభిస్తుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని సూచించారు. రాజకీయ భవిష్యత్‌కు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఎంఎస్ఎస్ఓ స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రజలకు మరింత సేవలందించాలని కోరారు.

## బూరుగుపల్లి కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీ ఎన్నిక

**నవతెలంగాణ-హవేలీ ఘనపూర్**



హవేలీఘనపూర్ మండలంలోని భూర్గుపల్లి కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కార్యవర్గ ఎన్నికలు పూర్తిచేయాలని సూచించారు. పార్టీ పటిష్టత కోసం రాబోయే ఎన్నికల్లో గ్రామస్థాయిలో కొత్త వారికి అవకాశం ఇస్తూ మండల స్థాయిలో ఉన్న పాతవారిని జిల్లా స్థాయిలో పనిచేయుటకు అవకాశం కల్పిస్తామని హవేలీ ఘనపూర్ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వెల్లడించారు. గ్రామంలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి గ్రామ అధ్యక్షులుగా మరికిలి వెంకటి, ఉపాధ్యక్షులుగా శ్రీపతి సిద్ధగిరి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పొట్వోల బాబు, కోశాధికారిగా చెవ్వ రాములు, ప్రచార కార్యదర్శిగా కప్పల సత్యనారాయణ. సలహాదారులు దుంబాల శంకర్, బక్క సిద్ధగిరి గౌడ్, శెట్టి సాయి బాబా, చిట్యాల శ్రీనివాస్, శ్రీపతి శ్రీనివాస్ గౌడ్, అరవింద్‌లను ఎన్నుకున్నట్లుగా గ్రామ కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు.

## మెదక్ కలెక్టర్‌గా రాహుల్ రాజ్

**రాజర్షి షా బదిలీ**

**నవతెలంగాణ-మెదక్**



మెదక్ జిల్లా నూతన కలెక్టర్‌గా రాహుల్‌రాజ్ పిఎస్ బదిలీపై రానున్నారు. మెదక్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న రాజర్షి షాను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్గా పనిచేస్తున్న రాహుల్ రాజ్ పిఎస్‌ను మెదక్ కలెక్టర్‌గా, మెదక్ కలెక్టర్‌ను ఆదిలాబాద్ కలెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాజర్షి షా సంగారెడ్డి అదనపు కలెక్టర్‌గా పనిచేశారు. పదోన్నతిపై మెదక్ కలెక్టర్‌గా నియమించబడ్డారు. ఆయన 13 నెలల పాటు మెదక్ కలెక్టర్‌గా పనిచేశారు. అసెంబ్లీ ఎన్నికలు బాగా నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ బదిలీ అయ్యారు.

## విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ఆదర్శ విద్యాలయ సందర్శనలో ఎమ్మెల్యే కవ్వంపల్లి
పొద్దుతిరుగుడు విత్తనాల కొనుగోలు కేంద్రం ప్రారంభం
కాశీ లింగేశ్వర స్థిర ప్రతిష్టాపనలో ప్రత్యేక పూజలు

**నవతెలంగాణ-బెజ్జంకి**



వార్షిక పరీక్షల సమయంలో విద్యార్థులపై బోధన సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో నిర్వహించిన సైన్స్ డే కార్యక్రమానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సైన్స్ డే కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రధానాచార్యులు హర్జీత్ కౌర్, పీఈటి భయ్యారపు కనుకారెడ్డితో కలిసి ప్రశంసాపత్రాలను అందజేశారు. అంతకుముందు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొద్దుతిరుగుడు విత్తనాల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కడగండ్ల కవిత, పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు శరత్ రావుతో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం కల్పించిన రూ.6750 మద్దతు ధరను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం లక్ష్మీపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న కాశీ లింగేశ్వర స్వామి స్థిర ప్రతిష్టాపన మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు శాలువ కప్పి ఘనంగ సన్మానించారు. కార్యక్రమంలో దామోదర్, పులి కృష్ణ, మధుసూదన్ రెడ్డి, జెల్ల ప్రభాకర్,రావుల నర్సయ్య,లింగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తె మట్టెల పంపిణీ

**నవతెలంగాణ-బెజ్జంకి**



మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన రాగి సత్తవ్వ కీ.శే బాలయ్య దంపతుల కూతురు రేఖ వివాహంకు బుధవారం కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తెమట్టెలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డైరీ సూపర్ వైజర్ ధనుంజయ్, గ్రామ డైరీ అధ్యక్షుడు చింతలపల్లి కొండారెడ్డి, బద్దం రమణారెడ్డి, రాగి సంధ్య సదయ్య, రాగి మల్లవ్వ ముత్తయ్య పైడిపల్లి భూమయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
4
గురువారం | 29 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

## ఆహార నియమాలు పాటిస్తూ వ్యాయామం చేయాలి



- డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి రఘురాం

**నవతెలంగాణ-సిద్దిపేట**

ఆరోగ్యమే మహా భాగ్యమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటేనే అన్ని పనులు చేయగలుగుతారని అందు కోసం చక్కటి ఆహార నియమాలు పాటిస్తూ వ్యాయామం చేయాలనీ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ రఘురాం అన్నారు. బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, లయన్స్ క్లబ్, లోహిత్ సాయి హాస్పిటల్ సహకారంతో కోర్ట్ భవనంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత చక్కటి హెల్త్ క్యాంపును కోర్ట్ భవనంలో ఏర్పాటు చేసినందుకు లోహిత్ సాయి హాస్పిటల్ డాక్టర్ ఎ. భాస్కర్‌ను అభినందించారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హెల్త్ క్యాంపులో బీపీ, షుగర్, గుండెకు సంబంధించిన అన్ని రకాల రోగాలకు సంబంధించిన టెస్టులు చేసి న్యాయవాదులకు, కోర్ట్ సిబ్బందికి, కక్షిదారులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రములో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్. స్వాతి రెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి. చందన, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి. శ్రావని యాదవ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, న్యాయవాదులు, లోహిత్ సాయి హాస్పిటల్ సిబ్బంది, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నర్సింలు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు

**నవతెలంగాణ-మద్దూరు**



ప్రభుత్వ అనుమతి లేకుండా వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూళ్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో కొంతమంది వ్యక్తులు వాగుపై రోడ్డు వేసి వాగుల నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్నారు. అట్టి సమాచారం రావడంతో రెవెన్యూ సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి ఆ రోడ్డును జేసీబీ సాయంతో తొలగించినట్లు తెలిపారు. అనుమతి లేకుండా వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తే వాహనాలు సీజ్ చేసి వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



**నవతెలంగాణ-నంగునూరు**

మండలంలోని రాంపూర్ గ్రామంలో బుధవారం ఆరు గ్యారెంటీలలో భాగంగా రూ.500లకే గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ప్రకటించినందున సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు చిత్ర పటాలకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎనగందుల యాదగిరి, గ్రామ పార్టీ అధ్యక్షులు బొడిగె శ్రీనివాస్ గౌడ్, బొల్లు శ్రీశైలం, గోక రాంరెడ్డి, మోటం యాదగిరి, గోక భూపతిరెడ్డి, గోవిందారం స్వామి పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



- సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి

**నవతెలంగాణ-తొగుట**

రాష్ట్ర వ్యాప్తంగా పొద్దుతిరుగుడు ధాన్యాన్ని ప్రభుత్వంమే కొనుగోలు చేస్తుందని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణారెడ్డి కోరారు. బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మీడియా తో మాట్లాడుతూ ప్రభుత్వం పొద్దుతిరుగుడు ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు. రెండు, మూడు రోజుల్లో సొసైటీ ఆధ్వర్యంలో తొగుట మండలం వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ప్రభుత్వం క్వింటాకు రూ. 6,760 చెల్లించి కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరకే రైతులు ధాన్యాన్ని అమ్ము కోవాలని కోరారు. వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, సీఈఓ గంగారెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

**నవతెలంగాణ-కొండపాక**



మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కొండపాక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎంపీ హోదాలో ఉన్న బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమైనదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగారావు అన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మంచాల చిన్న శ్రీనివాస్, ఎస్ సి సెల్ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, అంకిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడు అంజయ్య, సీనియర్ నాయకులు గజవెల్లి సుదర్శన్,దేశాయిరెడ్డి,నూరోద్దీన్, సిద్ధులు, కొమురయ్య , దుద్దెడ గ్రామ అధ్యక్షులు అఖిల్,మధు, ప్రతాప్ చందర్, శంభయ్యకనకరావు,సంజు, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ



**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్**

హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ లోని శుభం గార్డెన్‌లో బుధవారం జరిగిన మహమ్మదాపూర్ ఎంపీటీసీ పిట్టల శ్రావణి తిరుపతి దంపతుల కుమార్తె వివాహం కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ లకావత్ మానస సుభాష్ వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట ఎంపీపీ మాలోతు లక్ష్మీ బిల్లు నాయక్, జిలగడ్డ మాజీ సర్పంచ్ స్వరూప పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**నవతెలంగాణ-రాయపోల్**

మండలంలోని రాంసాగర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించి విద్యార్థులకు స్వయంగా ఉపాధ్యాయుల విధుల పట్ల పాఠశాల విధులు, సమాజం తీరు పై అవగాహన కలిగే విధంగా నిర్వహించడం జరుగుతుంది. . ఐదో తరగతి విద్యార్థులు డీఈవో బి.దీక్షిత్, ఎంఈఓ ఆర్.కరుణాకర్, ప్రధానోపాధ్యాయురాలు ఎస్.శ్రవ్య, పిఈటిలు బన్ని,తరుణ్ వీరు ఈ పాత్రలు వహించారు. మిగతా విద్యార్థులు సబ్జెక్టుల వారీగా పాఠ్యాంశాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్, జ్యోతి, లక్ష్మి, నవనీత పాల్గొన్నారు.

## రాజకీయ లబ్దికోసమే మంత్రి పొన్నం అనుచిత వాఖ్యలు

**నవతెలంగాణ-బెజ్జంకి**



హుస్నాబాద్ నియోజకవర్గంలో బీజేపీ చేపట్టిన ప్రజాహిత యాత్రతో కాంగ్రెస్ పార్టీ బలహీనపడుతుందనే దురుద్దేశ్యంతోనే మంత్రి పొన్నం ప్రభాకర్ తన రాజకీయ లబ్ది కోసం ఎంపీ బండి సంజయ్‌పై అనుచిత వాఖ్యలు చేస్తున్నారని బీజేవైఎం మండలాధ్యక్షులు తూముల రమేశ్ యాదవ్ బుధవారం ఆరోపించారు. బీజేపీ చేపట్టిన ప్రజాహిత యాత్రకు ప్రజల్లో వస్తున్న అదరణను చూసి ఓర్వలేక బీజేపీపై కాంగ్రెస్ నాయకులు అర్థరహితమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు.

## ఇప్పలగూడెంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**నవతెలంగాణ-మర్కుక్**



ప్రజలు వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలని మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్‌రెడ్డి, పాములపర్తి మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డిలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఇప్పలగూడెంల శ్మశాన వాటికలో ఈజీఎస్ నిధుల నుంచి రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనుల్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ జిలకర రాజు, పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, నాయకులు మంద నాగిరెడ్డి, సోక్కుల హన్మంత రెడ్డి, చంద్రారెడ్డి, రాజు , శ్రీకాంత్, రాజులున్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన నరేందర్



**నతెలంగాణ - కొండపాక**

కొండపాక మండలం మాజీ బీఆర్ఎస్ అధ్యక్షులు అనంతుల నరేందర్ బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి మంత్రి పొన్నం ప్రభాకర్ పార్టీలోకి ఆహ్వానించారు. నరేందర్‌తో పాటు కొండపాక మాజీ ఎంపీటీసీ లక్ష్మారెడ్డి మరికొందరు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కొండపాక, కుకునూరుపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు, విరుపాక శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## మేరు సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**నవతెలంగాణ-నంగునూరు**



టైలర్స్ డే పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా మేరు సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. మండల అధ్యక్షులు అన్న రాజయ్య మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. ఉపాధ్యక్షులు కీర్తి ఆంజనేయులు, కోశాధికారులు కీర్తి ప్రవీణ్, గూడూరు యాదగిరి, కార్యవర్గ సభ్యులు కీర్తి రాజు, కీర్తి నాగరాజు, కీర్తి శ్రీధర్, కీర్తి బాలరాజు, కాటారం శివ, సంఘ సభ్యులు చేగురి రవి, గూడూరి బేగిరావు, చేగూరి నర్సింలు పాల్గొన్నారు.

## పూజల వెంకటేశ్వర్లును పరామర్శించిన కల్వకుంట్ల వంశీధర్ రావు

**నవతెలంగాణ - సిద్దిపేట**



సిద్దిపేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పూజల వెంకటేశ్వర్లు(చిన్న)కు ఇటీవల హార్ట్‌లో స్టంట్ వేశారు. ఆయన్ను బుధవారం కేవీఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మహారాష్ట్ర ఇంన్‌చార్జ్ కల్వకుంట్ల వంశీధర్ రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సిద్దిపేట పట్టణ వైస్ ప్రెసిడెంట్ కొండం రాజకుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, ఎజాస్ పటేల్, ఖదీర్, యూసుఫ్, మహంకాళి రవి, వెంకట్, గ్యాదరి గిరి, సతీష్, సంతోష్, కరుణాకర్ పాల్గొన్నారు.

## విగ్రహా ప్రతిష్టకు భూమి పూజ



**నవతెలంగాణ-నంగునూరు**

మండల కేంద్రంలో బస్టాండ్ ఎదురుగా బుధవారం ముదిరాజ్ సంఘము ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టకు భూమి పూజా చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ త్వరలోనే ప్రజా ప్రతినిధులు, ముదిరాజ్ పెద్దల సమక్షంలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం చేయటం జరుగుతుందని పేర్కొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం







**నవతెలంగాణ-సిద్దిపేట**

ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 44 సెంటర్లలో 11039 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులకు గానూ 10,328 మంది విద్యార్థులు హాజరయ్యారు. 711 మంది గైరాజరయ్యారు. 94 శాతం హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి సూర్య ప్రకాష్ తెలిపారు. 44 సెంటర్ల వద్ద పోలీసులు 144 సెక్షన్‌ను అమలు చేశారు. ఉదయం 8 గంటల నుండి విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి సెంటర్లలోకి అనుమతించారు. జనరల్ విభాగంలో 8864 మంది విద్యార్థులకు గాను 8419 మంది విద్యార్థులు హాజరు కాగా 445 మంది గైరాజరయ్యారు. 95 శాతం హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 2175 మంది విద్యార్థులకు గాను 1909 మంది విద్యార్థులు హాజరవగా 266 మంది గైర్హాజరయ్యారు. 88 శాతం హాజరయ్యారు. ఒక నిమిషం ఆలస్యం నిబంధన ఉండడంతో విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. డీఐఈఓ సూర్య ప్రకాష్ పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాల, ప్రగతి ఒకేషనల్ కళాశాల, న్యూ జనరేషన్ జూనియర్ కళాశాల, ఎన్సన్ పల్లెలోని టీఎస్ డబ్ల్యూ ఆర్‌జేసీ సెంటర్లను పరిశీలించారు.

**నవతెలంగాణ-బెజ్జంకి**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ అదేశాలను పరీక్షల నిర్వహణ సిబ్బంది పకడ్బందీగా అమలు చేశారు. పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థిని పరీక్షల నిర్వహణ సిబ్బంది తనిఖీలు చేపట్టి పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. 10 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్టు పరీక్ష కేంద్రం నిర్వహణాధికారి ధనరాజ్ తెలిపారు. పరీక్షా కేంద్రానికి విద్యార్థినీ 14 నిమిషాల ఆలస్యంతో పరీక్షా కేంద్రం వద్దకు వచ్చింది. దీంతో ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించకూడదన్న నిబంధన మేరకు ఆమెను పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. దీంతో ఏడుస్తూ అధికారుల్ని ప్రాదేయపడినా ఫలితంలేకుండా పోయింది.

**నవతెలంగాణ-మద్దూరు**

మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని చేర్యాల సీఐ ఎల్ శ్రీను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్ష జరుగుతున్న సమయంలో ఎవరు పరీక్ష కేంద్రం వద్దకు రావద్దన్నారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఆయన వెంట మద్దూరు ఎస్సై షేక్ యూనిస్ అహ్మద్ అలీ, కానిస్టేబుల్ క్రాంతి ఉన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం







**నవతెలంగాణ-సిద్దిపేట**

కాకతీయ టెక్నో హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులు చేసి, బాల శాస్త్రవేత్తలుగా మారి ఔరా అనిపించి అబ్బుర పర్చారు. ముఖ్యఅతిథిగా ట్రస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులన్నారు. ఈ రోజు చేసిన సైన్స్ పరికరాలు రేపటి శాస్త్రవేత్తలుగా మారుస్తాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించడం వల్ల, విద్యార్థులలోని సృజనాత్మకత బయటపడి వారిని ఉన్నతులుగా తయారు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ -నంగునూరు**

జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీవి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి. రవీంద్రారెడ్డి మాట్లాడుతూ సీవీ రామన్ ఎఫెక్ట్ సైన్స్ విభాగంలో చరిత్ర సృష్టించడం కాకుండా జీవితంలో సైన్స్ యొక్క విలువలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-వర్గల్**

సీ.వీ రామన్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని నవోదయ విద్యాలయంలో వైజ్ఞానిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీ.వీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థులు వివిధ రాకల వైజ్ఞానిక ప్రదర్శనలు ఇచ్చారు. 'పేస్ సెట్టింగ్ ఆక్టివిటీ' లో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో సెంటి మేరీ, మహాత్మా జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు పాల్గొన్నారు. నవోదయ విద్యార్థి ప్రణతి తయారు చేసిన 'ఆర్ట్ ఇంటిగ్రేటెడ్ సైన్స్ ప్రాజెక్టు'ను ప్రారంభించారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాలను పొందుతూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రిన్సిపాల్ రాజేందర్ అన్నారు.

# మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా అవసరం



- బాల్య వివాహాలు సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి
- పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన గజ్వేల్ ఏసీపీ ఏ.బాలాజీ

**నవతెలంగాణ- జగదేవపూర్**

మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని గజ్వేల్ ఏసీపీ ఎ.బాలాజీ అన్నారు. బుధవారం జగదేవపూర్ పోలీస్ స్టేషన్ ఆయన సందర్శించి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. విచారణలో పెండింగ్ ఉన్న కేసుల గురించి ఎస్ఐ చంద్రమోహన్‌ను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఏసీపి బాలాజీ మాట్లాడుతూ గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు 'నేను సైతం' ద్వారా గ్రామ పెద్దలు. ప్రజలు, వ్యాపారస్తులతో కలిసి రిపేర్ చేయించాలన్నారు. లేదంటే కొత్తవి ఏర్పాటు చేయాలని సూచించారు. బార్డర్ పోలీస్ స్టేషన్ అయినందున నిఘా పటిష్టంగా ఉండాలన్నారు. తరచుగా వాహనాల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, తదితర అంశాల గురించి పాఠశాల, కళాశాలలో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్‌లకు కేటాయించిన గ్రామాలను సందర్శించి గ్రామంలో జరుగు మంచి చెడుల గురించి ఆరా తీయాలన్నారు. సీసీ టీవీలో ప్రతిరోజూ డాటా ఎంట్రీ చేయాలన్నారు. నూతన టెక్నాలజీ నేర్చుకోవడం ద్వారా విధి నిర్వహణలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సాధ్యమైనంత త్వరగా సంఘటనా స్థలానికి చేరుకుని వారి సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. ఇసుక, పీడీఎస్ రైస్ అక్రమ రవాణా జరగకుండా అరికట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించ కుండా బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్స్, అధికారులు సిబ్బంది నిరంతరం నిఘా ఉంచాలన్నారు. అనంతరం జగదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్షలు జరుగుతున్న తీరును పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# మహిళలను రైతులుగా గుర్తించాలి



- డాక్టర్ రుక్మిణీ రావు

**నవతెలంగాణ-సిద్దిపేట**

మహిళలను రైతులుగా గుర్తించాలని మహిళా రైతుల హక్కుల వేదిక జాతీయ నాయకులు డాక్టర్ రుక్మిణీరావు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీటీసీ భవనంలో మకాం (మహిళా రైతుల హక్కుల వేదిక) సంస్థ ఆధ్వర్యంలో మకాం జాతీయ నాయకురాలు ఆశాలత అధ్యక్షతన మహిళా రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సంక్షోభం నేపథ్యంలో మహిళా రైతులపై వ్యవస్థీకృత హింస అనే అంశంపై మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలలో విస్తృతమైన అధ్యయనం చేసినట్లు తెలిపారు. 2022-23 సంవత్సరాలలో సోపేకం, మకాం సంస్థలు సర్వే నిర్వహించి, వ్యవసాయంలో పనిచేస్తున్న మహిళలు కుటుంబంలోనూ పని స్థలాలలోనూ ఎదుర్కొంటున్న వేధింపుల, హింస రూపాలు వాటి స్వభావం, వ్యవసాయ సంక్షోభానికి మధ్య ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోవడం వంటి విషయాలపై సర్వే జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలలో వివక్ష మొదలైనవి లోతుగా అర్థం చేసుకోవడానికి సర్వే చేశారన్నారు. సర్వేలోని అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన విధాన మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. తమ అధ్యాయంలో ఉమ్మడి మెదక్ జిల్లాను ఎంచుకోవడానికి కారణం, ఇక్కడ రైతు ఆత్మహత్యలు ఎక్కువ జరగటం, గత పది ఏళ్లలో వేలాది ఎకరాల వ్యవసాయ భూములు సాగునీటి ప్రాజెక్టుల కింద ముంపునకు గురికావడం, దానివల్ల ఆ కుటుంబాల మహిళలు వ్యవసాయంపైన ఆధారపడ్డ మహిళలు ఎక్కువగా బాధింపబడ్డారన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలలో చేసిన సర్వేలో మొత్తం మహిళలలో 58 శాతం 18 నుండి 40 ఏళ్ల వయసు వాళ్ళు ఉండగా 42 శాతం మహిళలు 41 నుండి 59 ఏళ్ల వయసులో ఉన్నారన్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం గ్రామీణ మహిళలలో సగటున అక్షరాస్యత 51.7 శాతం ఉండగా మా సర్వేలో పాల్గొన్న మహిళలలో 68 శాతం అక్షరాస్యులు కాదని తెలిసిందన్నారు. 78.8 శాతం మంది మహిళలకు 18 సంవత్సరాల లోపే వివాహం జరిగినట్లు తెలిపారు. మహిళ రైతుల సమస్యల పరిష్కారం కోసం సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివకుమార్, ఉషాసీతా లక్ష్మీ, రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు కొండల్ రెడ్డి, వంగపల్లి పద్మ, సీసీసీ జిల్లా కో- ఆర్డినేటర్ అందె ప్రవీణ్, సఖి నిర్వాకురాలు స్వరూప రాణి, శ్వేతా, సుజాత పాల్గొన్నారు.

## విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి



**నవతెలంగాణ-కొమురవెల్లి**

విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమా రాణి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో కలిసితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ పరిధిలో మార్చి 1 న విజయ సంకల్ప బస్సు యాత్ర కొమురవెల్లి మండల కేంద్రంలో ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక న్యాయ సాధికార కేంద్ర మంత్రి నారాయణస్వామి హాజరవుతారన్నారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుండి విజయ సంకల్ప యాత్ర ప్రారంభమవుతుందన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుడి కుడి మల్లేశం, బిక్షపతి నాగరాజు, శ్రీనివాసు, కిరణ్ కుమార్, శివకుమార్ ,హరికృష్ణ, సానాది కర్ణాకర్, శ్రీనివాస చారి పాల్గొన్నారు.

# బండి సంజయ్ వ్యాఖ్యలు హేయం



**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్**

ఎంపీ బండి సంజయ్ విచక్షణ కోల్పోయి అత్యంత హేయంగా నీచంగా వ్యాఖ్యానిస్తున్నారని హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కో-ఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం హుస్నాబాద్‌లో జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోహెడ మండలంలో జరిగిన ప్రజాహిత యాత్రలో ఎంపీ బండి సంజయ్ మాట్లాడిన తీరుపై మండి పడ్డారు. ఓటు బ్యాంకు రాజకీయం కోసం బండి సంజయ్ దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. పొన్నం ప్రభాకర్ పుట్టుక గురించి మాట్లాడి లోకాలకి జన్మనిచ్చిన మాతృదేవతలను తీవ్రంగా అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు మీద తప్పు చేస్తున్నట్లు, తన మాటలు సవరించుకోబోయి బ్రతికి ఉన్న పొన్నం ప్రభాకర్ తల్లిని చనిపోయిందంటూ నివాళులర్పించడం మరింత బాధాకరమైన విషయమన్నారు. బండి సంజయ్ వివాదాస్పద వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. పొన్నం ప్రభాకర్ పై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు గడిపే మల్లేష్, పెరుమాండ్ల నర్సాగౌడ్, నాయకులు ముక్కెర సంపత్, నాంపల్లి సమ్మయ్య, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, ఐలేని మల్లారెడ్డి, సంజీవరెడ్డి, ఎల్లయ్య, పచ్చిమట్ల రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

## పంట వివరాల నమోదుపై డీఏఓ పరిశీలన



**నవతెలంగాణ-బెజ్జంకి**

మండల పరిధిలోని పోతారం గ్రామంలో పంట వివరాల నమోదుపై డీఏఓ శివప్రసాద్ బుధవారం క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీలించారు. చౌడు భూముల్లో సాగు చేస్తున్న వరి పంటలపై యాజమాన్య పద్ధతులను రైతులు పాటించాలని డీఏఓ సూచించారు. ఏఓ సంతోశ్, ఏఈఓ శ్వేత పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



నవతెలంగాణ-కోహెడ

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండలంలోని వింజపల్లి గ్రామ అమ్లెట్ పెరుకలగడ్డ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పలు సైన్స్ ప్రయోగాలు చేస్తూ పలువురిని ఆకర్షించారు. ఈ సందర్భంగా ఎలాంటి విద్యుత్ అవసరం లేకుండా ఎప్పటికీ నడిచే వాటర్ ఫౌంటెన్‌ను 5వ తరగతి విద్యార్థి తయారు చేశాడు. అలాగే ఇది నీటి పీడనం సూత్రం అనుబంధంగా పని చేస్తుందని పేర్కొన్నారు. 4వ తరగతి విద్యార్థి అనుచరన్ జనతా ఫ్రిజ్‌ను, వాయు సూచికను, వాయు దిశను తెలుసుకునే పరికరాన్ని తయారు చేశాడు. అలాగే 4వ తరగతి విద్యార్థిని రిశిక మైక్రోస్కోప్‌ను తయారు చేసింది. ప్రధానోపాధ్యాయుడు రవివర్మ, వెంకటేశ్వర్లు, మమత సహా ఉపాధ్యాయులు వివిధ ప్రయోగాల తయారీలలో సూచనలు అందించారు. శాస్త్రీయ వైఖరులు పెంపొందించడానికి పిల్లల్లో సృజనాత్మక ఆలోచనలు కలిగించడానికి ఈ సైన్స్ వేడుకలు నిర్వంచామని రవివర్మ తెలిపారు.

## విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం మరువలేనిది



నవతెలంగాణ-మర్కుక్

పాఠశాలలో తల్లిదండ్రుల భాగస్వామ్యం మరువలేనిదని అంగడి కిష్టాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓం కార్ రాధ కృష్ణ అన్నారు. సీవీ రామన్ జయంతి సందర్భంగా జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ హాజరై విద్యార్థులు రూపొందించిన ప్రయోగాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాసం, క్విజ్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ఉపాధ్యాయులు రామకృష్ణ, పూర్వ విద్యార్థి చేబర్తి వాస్తవ్యుడు నీరడి సురేష్ సహకారంతో బహుమతులను విద్యార్థులకు అందజేశారు. పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓంకార్ రాధాకృష్ణ ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, హారిక, వివిలు చిన్నికృష్ణ, నవీన, లావణ్య, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులున్నారు.

# బిల్లులు రావాయే..వంట వండేదెట్ల

- ఐదు నెలలుగా అందని మధ్యాహ్న భోజన డబ్బులు
- అప్పులుచేసి బడుల్లో విద్యార్థులకు వండి పెడుతున్న వంట కార్మికులు
- పెరిగిన కూరగాయలు, గుడ్డు ధరలతో నిర్వాహకుల అవస్థలు
- నెలనెలా వేతనాలు రాక ఇబ్బంది

నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని 4 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 226 మంది విద్యార్థులు 6 ప్రాథమికోన్నత పాఠశాలలో 817 మంది విద్యార్థులు, 11 ప్రాథమిక పాఠశాలల్లో 634 మంది విద్యార్థులు, కేజీబీవీలో 220 మంది విద్యార్థులు, మొత్తం 22 పాఠశాలల్లో 1897 మంది విద్యార్థులున్నారు. ఇందులో 53 మంది మధ్యాహ్న భోజన కార్మికులు పనిచేస్తున్నారు. పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం కార్మికులకు బిల్లులు సకాలంలో అందటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉండటంతో వంట నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. వంట సామగ్రి ఇచ్చిన దుకాణదారులకు ప్రతినెలా క్రమం తప్పకుండా వడ్డీకి తెచ్చి డబ్బులు చెల్లింస్తున్నాం. కానీ.. బిల్లులు రాకపోవడంతో నిర్వాహకులు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పులు చేయాల్సి వస్తుందని. వాటికి వడ్డీలు పెరిగి తడిసి మోపెడవుతుందని వంట నిర్వాహకులు చెబుతున్నారు. సకాలంలో బిల్లులు అందక పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైందని. మరో వైపు నిత్యావసర సరుకులు, కూరగాయ ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, ప్రస్తుతం గుడ్డు ధర ఆకాశానికి అట్టిందని వారు తమ బాధను వెళ్లబుచ్చుతున్నారు. దీనికి తోడు పాఠశాలల్లో మధ్యాహ్నభోజనాన్ని వండి పెట్టే కార్మికులకు ప్రభుత్వం ప్రతినెలా వేయి రూపాయల చొప్పున గౌరవ వేతనం చెల్లించాల్సి ఉండగా ఐదు నెలలుగా అవి కూడా ఇవ్వడం లేదని కార్మికులు వాపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనానికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్న రేటు వంట నిర్వాహకులకు గిట్టుబాటు కావడం లేదని. నిత్యావసర సరుకుల రేటు పెరగడంతో తమపై అదనపు భారం పడుతుందని వంట కార్మికులు వాపోతున్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కడుపునిండా వండి పెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు పస్తులుంటున్నారు. వంటావార్పు కోసం నిత్యం అగచాట్లు పడుతున్నారు. సకాలంలో బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి పిల్లల ఆకలి బాధను తీరుస్తున్నారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బిల్లులు ఐదు నెలలుగా అందక నిర్వాహకులు సతమతమవుతున్నారు. దీనికితోడు పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం మెనూ రేట్లు పెంచకపోవడంతో మధ్యాహ్న భోజన నిర్వహణ కష్టమవుతోంది. ప్రభుత్వం ఇచ్చే మెనూ రేటు పెరిగిన ధరలకు గిట్టుబాటు కాక, సకాలంలో బిల్లులు అందక అప్పుల పాలవు తున్న మధ్యాహ్న భోజన కార్మికులపై నవతెలంగాణ అందిస్తున్న ప్రత్యేక కథనం.**

### పెరిగిన గుడ్డు ధరతో సతమతం

మెనూ ప్రకారం వారంలో మూడు సార్లు విద్యార్థులకు కోడి గుడ్డు అందించాలి. ప్రస్తుతం కోడిగుడ్ల ధరలకు రెక్కలు రావడంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు సతమతమవుతున్నారు. ప్రభుత్వం ఒక కోడిగుడ్డుకు రూ.5 చెల్లిస్తుంది. కాగా మార్కెట్‌లో ఒక గుడ్డు ధర రూ.7 పలుకుతుంది. అలాగే కూరగాయల ధరలు చుక్కలనంటాయి. పెరిగిన నిత్యావసర సరుకులతో గిట్టుబాటు కావడం లేదని మధ్యాహ్న భోజన కార్మికులు వాపోతున్నారు.

### గౌరవ వేతనంలో జాప్యం

మండలంలో సుమారు 53 మంది మధ్యాహ్న భోజనంలో కార్మికులు పనిచేస్తున్నారు. వారికి నెలకు వేయి రూపాయల చొప్పున అందిస్తుంది. అక్టోబరు నుంచి ఇప్పటికి ఐదు నెలలకు సంబంధించిన గౌరవ వేతనం రాలేదని, ఇచ్చే తక్కువ గౌరవ వేతనం సకాలంలో ఇవ్వకుండా జాప్యం చేస్తుందని విమర్శిస్తున్నారు.

### నెలకు మూడు వేలు నష్టపోతున్నాం



**లింగని కనకమ్మ, చేబర్తి ఉన్నత పాఠశాల**

వారానికి మూడుసార్లు పిల్లలకు గుడ్డు పెడుతున్నాం. ప్రభుత్వం ఒక గుడ్డుకు 5 రూపాయలు చెల్లిస్తుంది. మాకు మార్కెట్‌లో 7 రూపాయల వరకు అమ్ముతున్నారు. గుడ్డు రేటు పెరగడంతో 3 రూపా యలు నష్టపోతున్నాము. నెలకు రెండు వేల నష్టం వస్తుంది.

### సరుకులు ఉద్దెర తెచ్చి వండి పెడుతున్నా



**వంట కార్మికురాలు గౌరమ్మ, మర్కుక్ జెడ్పీహెచ్ఎస్**

ఊళ్లో షావుకారితాన సరుకులు ఉద్దెర తెచ్చి పిల్లలకు వంటచేసి పెడుతున్నాను. రెండు నెలలుగా బిల్లుల కోసం ఎదురు చూస్తున్నా.. షావుకారి సరుకుల పైసలు ఇవ్వమంటున్నాడు. నా వద్ద అన్ని పైసలు లేవు. సార్లు దయుంచి జల్దీ బిల్లులు ఇవ్వాలి.

### బిల్లులు చేసి ఎస్టీవో అఫీస్‌కు నివేదించాం



మండలంలోని పాఠశాల బిల్లులు చేసి ఎస్టీవోకు నివేదించాం. ప్రభుత్వం నుంచి రాగానే కార్మికుల ఖాతాలో నేరుగా జమ అవుతాయి.

**మర్కుక్ ఎంఈవో ఉదయ భాస్కర్ రెడ్డి**

## అనారోగ్య సమస్యలతో మహిళ ఆత్మహత్య



నవతెలంగాణ-వర్గల్

అనారోగ్య సమస్యలతో ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో వేలూరు గ్రామంలో జరిగింది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వేలూరు గ్రామానికి చెందిన కైత రాజు, రాధ (33) దంపతులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం వ్యవసాయ పొలంలో రాధ కాలుకు ట్రాక్టర్ తగలడంతో కాలి ఎముక విరిగింది. కాలుకు శస్త్రచికిత్స చేసి డాక్టర్లు రాడ్డు వేశారు. కాలికి గాయం కావడంతో రోజు కాలి నొప్పి సమస్యతో రాధ బాధపడుతూ ఉండేది. మంగళవారం రోజున కుటుంబసభ్యులు భోజనం చేసిన తరువాత రాత్రి సమయంలో వంట గదిలోని సీలింగ్ ఫ్యాన్‌కి చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. అర్ధరాత్రి మధ్యలో మృతురాలి భర్త రాజు ఈ విషయాన్ని గుర్తించి వారి కుటుంబసభ్యులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాలి నొప్పి సమస్యతోనే తన భార్య ఆత్మహత్య చేసుకుందని మృతురాలి భర్త రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు గౌరారం ఎస్సై శివకుమార్ తెలిపారు.

## కొనసాగుతున్న సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరులోని తోకల కొండపై వెలిసిన అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు జగత్ కళ్యాణ కర్తయగు సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం వేద పండితుల ఆధ్వర్యంలో సుదర్శన హవనం పూజలు నిర్వహించారు. మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరైనారు.

## నిమిషం ఆలస్యంతో ముగ్గురికి అనుమతి నిరాకరణ

- ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం
- 45 మంది గైర్హాజర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఇంటర్మీడియెట్ పరీక్షలకు నిమిషం ఆలస్యంగా వచ్చిన ముగ్గురు విద్యార్థులను ఇంటర్మీడియట్ బోర్డు విధించిన నిమిషం నిబంధన మేరకు అధికారులు పరీక్షా కేంద్రంలోకి అనుమతించలేదు. దీంతో విద్యార్థులు చేసేదేమీ లేక వెనుదిరిగి వెళ్లారు. తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా జరుగుతున్న మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలలో బాగంగా హుస్నాబాద్‌లో బుధవారం ప్రభుత్వ బాలుర కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్ మూడు పరీక్షా కేంద్రాలలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం విద్యార్థులు 719 కాగా 45 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మోడల్ స్కూల్‌లో మొత్తం విద్యార్థులు 240 ఉండగా, ఇందులో 233 హజరు కాగా ఏడుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. ప్రభుత్వ బాలుర కళాశాలలో మొత్తం విద్యార్థులు 247 లకుగాను 237 మంది విద్యార్థులు హాజరు కాగా 10 మంది విద్యార్థులు హాజరుకాలేదు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కేటాయించిన మొత్తం విద్యార్థులు 232లో 204హజరు కాగా, 28 గైర్హాజరు అయ్యారు.

## శాస్త్రీయ విజ్ఞానమే దేశ పునాదికి మూలం



నవతెలంగాణ-రాయపోల్

శాస్త్ర విజ్ఞానమే దేశ అభివృద్ధికి పునాది అని రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం సర్ సి.వి.రామన్ జయంతి సందర్భంగా పాఠశాలలో సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫెక్టు భౌతిక సిద్ధాంతాన్ని ఆవిష్కరించి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన నోబెల్ పురస్కారాన్ని భారత దేశానికి అందించిన సర్ సి.వి రామన్ జయంతిని జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహిస్తారన్నారు. శాస్త్ర, సాంకేతిక,పారిశ్రామిక, వైద్య, విజ్ఞాన రంగాలలో విప్లవాత్మక మార్పులకు దోహదపడింది సైన్స్ అని అన్నారు. సైన్స్ లేనిదే మానవ జీవన మనుగడ లేదన్నారు. శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రోత్సహిద్దాం, శాస్త్రీయ ఫలాలను భావితరాలకు అందిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్పిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దూళ్మిట్ట మండలంలో నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-మద్దూరు

దూళ్మిట్ట మండలంలోని లింగాపూర్, బెక్కల్, బైరాన్ పల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో గురువారం విద్యుత్ అంతరాయం ఉన్నట్లు దూళ్మిట్ట విద్యుత్ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. బెక్కల్, సబ్ స్టేషన్‌లో 11 కెవి మరమ్మత్తులు ఉన్నందున సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉన్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ అంతరాయానికి రైతులు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు



నవతెలంగాణ-మిరు దొడ్డి

ఇంటర్మీడియట్ ప్రథమ సంవ త్సరం వార్షిక పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో బుధవారం ప్రారం భమయ్యాయి. మిరుదొడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో 295 మంది విద్యార్థులకు 289 మంది విద్యార్థులు హాజరైనట్లు పరీక్షల ముఖ్య కార్యనిర్వాహక అధికారి శ్రీనివాస్ తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. ఒక నిమిషం నిబంధన ఉండడంతో విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి హాజరైనారు.

## పంచాయతీరాజ్ చట్టం సవరించి కార్యదర్శి పని భారం తగ్గించాలి

- గ్రామ పంచాయతీలకు ప్రతినెల నిధులు విడుదల చేయాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత దయనీయ స్థితిలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు ఏమైనా ఉంటే అది గ్రామపంచాయతీ కార్యదర్శి ఉద్యోగమని పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు ఫహీం అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ఉద్యోగం చేయాలంటేనే హడలిపోయే స్థితి తెలంగాణలో ఏర్పడిందన్నారు . పంచాయతీ కార్యదర్శిని బానిస కంటే హీనంగా మార్చివేసిందన్నారు . 50కి పైగా పంచాయతీ రిజిస్టర్ల నిర్వహణ బాధ్యతలు అప్పగించబడ్డాయన్నారు. పంచాయతీరాజ్ చట్టంలో గ్రామ కార్యదర్శి కేటాయించిన విధులలో అత్యధిక శాతం నిధులు అంశాలతో ముడిపడింది, కానీ చట్టంలో గ్రామ కార్యదర్శికి ఎటువంటి ఆర్థికపరమైన చెక్ పవర్ ఇవ్వలేదన్నారు. జిల్లా పంచాయతీ అధికారులు గ్రామపంచాయతీలో ప్రతి ఆర్థికపరమైన పనుల నిర్వహణలో గ్రామ కార్యదర్శులపైన ఒత్తిడి చేసి పనులు చేయకపోతే సస్పెన్షన్ షోకాస్ అని బెదిరింపులకు గురిచేస్తూ పనులను చేయిస్తున్నారన్నారు. గ్రామ కార్యదర్శికి వచ్చే ప్రతి నెల జీవితంలో సగానికి పైగా వేతనాన్ని గ్రామ పంచాయితీ నిర్వహణలో ఖర్చులు చేస్తూ అత్యంత దయనీయ స్థితికి దిగజారిపోయారని అన్నారు. గ్రామపంచాయతీలలో సర్పంచుల పదవి ముగిసినప్పటి నుంచి పంచాయతీ కార్యదర్శులకు గ్రామ పంచాయతీ ఆర్థిక భారం మొత్తం వారి భుజస్కందాలపైన పడిందదన్నారు. చిన్న గ్రామ పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు. పని ఒత్తిడి వల్ల ఇప్పటివరకు 42 మంది కార్యదర్శులు మరణించిన దాఖలాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు చర్యలు చేపట్టి పంచాయతీ కార్యదర్శులపై పని భారం తగ్గించాలని కోరారు.

## గజ్వేల్‌లో ఘనంగా టైలర్స్‌డే వేడుకలు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

అంతర్జాతీయ టైలర్స్‌డే పురస్కరించుకొని గజ్వేల్ నియోజకవర్గ మేరు సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ డే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం మేరు సంఘం కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేకు కట్ చేసి అనంతరం అంగడి పేట హనుమాన్ దేవాలయం నుంచి గజ్వేల్ ప్రధాన రోడ్డు మీదుగా భారీ బైక్‌ర్యాలీ నిర్వహించి మేరు సంఘం ఐక్యత చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ యాదవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టైలర్ వృత్తి అపారమైందని ఒక వ్యక్తి రూపం అందంగా కనిపించాలంటే వారి వస్త్రధారణ ముఖ్యమన్నారు. వస్త్రాలను అందంగా మలచి సమాజానికి సేవలు అందించే వృత్తి టైలర్‌లది అని వారి సేవలు మరువలేనివని కొనియాడారు. అలాగే గజ్వేల్ నియోజక వర్గం మేరు సంఘం అధ్యక్షుడు రాయగిరి బిస్కిన్ బాబు మాట్లాడుతూ టైలర్స్ వృత్తిలో కొనసాగుతూ జీవనాన్ని కొనసాగిస్తున్న టైలర్స్‌కు ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. ప్రతి ఒక్క మేరు సంఘం కుటుంబానికి ఉచితంగా కుట్టు మిషన్ అందజేయాలని, అర్హులకు డబల్ బెడ్ రూం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజక వర్గం మేరు సంఘం ఉపాధ్యక్షుడు దీకొండ బాలరాజు, సెక్రటరీ గూడూరి మల్లేశం, కోశాధికారి పొడిశెట్టి శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు పెండ్యాల కిషన్, భాస్కర్, ధనుంజయ, నాగరాజు, స్వామి,ది నేష్, సలహాదారులు వీరేశం, సురేష్,చిన్ని శ్రీనివాస్, జగన్, వెంకటేశం, నర్సింగరావు, పాల్గొన్నారు.

## ముత్యంరెడ్డి విగ్రహం ఏర్పాటుపై విమర్శలు చేయడం సరికాదు



నవతెలంగాణ-మిరు దొడ్డి

దివంగత నేత మాజీ మంత్రి చెరుకు ముత్తరెడ్డి విగ్రహం ఏర్పాటు చేస్తే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సరి కాదని కాంగ్రెస్ నాయకులు ఎనగంటి కిష్టయ్య అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చెప్యాల చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ముత్యంరెడ్డి విగ్రహాన్ని బీఆర్ఎస్ నాయకులు తొలగిస్తామని మాట్లాడడం హేయమైన చర్య అన్నారు. గతంలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేస్తే విగ్రహాన్ని కొందరు దుండగులు తొలగించారన్నారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేసిన మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి విగ్రహ ఏర్పాటు కోసం అన్ని గ్రామాల ప్రజలు సుముఖంగా ఉండడంతో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ నాయకులు గత ప్రభుత్వంలో మాదిరిగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు చెరుకు ముత్యంరెడ్డి అని కొనియాడారు. ముత్యం రెడ్డి విగ్రహాన్ని తొలగించే ప్రయత్నం బీఆర్ఎస్ నాయకులు చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూమా గౌడ్, గుట్టల్, కనుక రెడ్డి, జోగారి భాస్కర్, నిరుటి రాజు, లకిడి రాజు, కన్నా రెడ్డి, మహేందర్, పలువురు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు అన్యాయం



నవతెలంగాణ-మిరుదొడ్డి

తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం మలిదశ ఉద్యమంలో. తెలంగాణ ప్రజలను చైతన్య పరుస్తూ అనేక ప్రజా పోరాటాల్లో ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచి రాష్ట్రం సాధించడంలో కీలకంగా పనిచేసిన ఉద్యమ కళాకారులకు అన్యాయం చేసిందని డప్పు నరేష్ అన్నారు. బుధవారం అక్బర్ పేట భూంపల్లి మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడ్డాక గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా అన్యాయం చేసిందన్నారు. ప్రజలను చైతన్య పరిచే సత్తా ఉన్న కళాకారులమైన తామే చైతన్యం కాకపోవడం చాలా బాధాకరంగా ఉందన్నారు. కళాకారుల హక్కుల కోసం తెలంగాణ కళావేదిక అనేక తెలంగాణ కళాకారుల సంఘం నుంచి రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గంలో తనపై నమ్మకంతో దుబ్బాక నియోజకవర్గం ఉపాధ్యక్షునిగా ఎన్నుకోవడం కళకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్ర గౌరవ సలహాదారులు మద్దెల నర్సింలు , బొల్గం రాజేష్, తెలంగాణ కళావేదిక సిద్దిపేట జిల్లా అధ్యక్షులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి





నవతెలంగాణ-కొండపాక

విద్యార్థి దశలో ప్రాథమిక స్థాయి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో విద్యార్థులు తయారుచేసిన ఎగ్జిబిట్స్‌ను పరిశీలించి మాట్లాడారు. శాస్త్ర సాంకేతిక ఫలితాలు క్రింది స్థాయి వరకు చేరాలని, ప్రతి స్థాయిలో సైన్స్ వినియోగం పెరగాలని కోరారు. విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే పెరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు ఏ విధంగా రీసైక్లింగ్ చేయాలో విద్యార్థులు పరిశీలించాలన్నారు. సైన్సును చెడు పనుల కోసం కాకుండా మంచి పనుల కోసం ఉపయోగించాలన్నారు. అలాగే మండలంలోని పలు పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కాగా రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన సైన్స్‌డేలో కుకునూరుపల్లి ఐటిఐ కళాశాల విద్యార్థులు పాల్గొని వారు తయారు చేసిన ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. దుద్దెడ గురుకుల పాఠశాలలో కొండపాక ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు పలు ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఆయా పాఠశాల విద్యార్థులు గుండె పనిచేయు విధానాన్ని, సివి రామన్ చిత్రపటాలను వేశారు.

## సాయి పబ్లిక్ స్కూల్లో స్వయంపాలన



నవతెలంగాణ-కొండపాక

కొండపాక లోని సాయి పబ్లిక్ స్కూల్లో బుధవారం విద్యార్థలు స్వయం పరిపాల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు ఎంఈఓ గా రేష్మ హెచ్ఎం గా ఉదయ్ కిరణ్ పీఈటీగా కిరణ్, ఉపాధ్యాయులుగా వర్షిని వర్షిని నికేత తేజస్విని రామహంస్విక, అటెండర్ గా శివ గణేష్ వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ దామోదర్ బహుమతులు అందజేశారు.

## జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్‌కు సన్మానం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల బీసీ సెల్ అధ్యక్షుడుగా ఎన్నికైన జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్‌కు బుధవారం ముదిరాజ్ కుల సంఘాల నాయకులు సన్మానించారు. భవిష్యతులో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. సంఘం ఎదుగుదలకు దోహద పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్, మత్స్య సహకార సంఘం సభ్యులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## కేడీసీసీ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- బ్యాంక్ మేనేజర్ తోట మనోజ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లోని కేడీసీసీ బ్యాంక్ సేవలను ఖాతాదారులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్ తోట మహేష్ కోరారు. బుధవారం హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామంలో రిజర్వ్ బ్యాంక్ (ఆర్బిఐ) ఆదేశానుసారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలపై ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కేడిసిసి బ్యాంకులో డిపాజిట్‌లకు అత్యధికంగా వడ్డీ చెల్లించడం జరుగుతుందన్నారు. ఖాతాదారులు డిపాజిట్లు చేసుకోవాలని కోరారు. ఆర్థిక అక్షరాస్యత ఉంటే డబ్బులను పొదుపు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, డైరెక్టర్లు, కౌన్సిలర్లు ఎఫ్ఎల్‌సి ఆఫీసర్ తిరుమల గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



నవతెలంగాణ-సిద్దిపేట

జాతీయ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని శ్రీ చైతన్య బ్రాంచ్ 3 పాఠశాలలో విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టును ప్రదర్శించారు. విద్యార్థులు అనేక రకాల సైన్స్ ప్రాజెక్టల్లను తయారు చేసి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించాలని, ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు సాగర్, హనుమంత తదితరులు పాల్గొన్నారు.

## జంగపల్లిలో ఘనంగా సైన్స్ దినోత్సవం



నవతెలంగాణ-మిరు దొడ్డి

అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పెంచేది విజ్ఞాన శాస్త్రం ఎంతో జ్ఞానాన్ని పెంచుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమగారి నాగిరెడ్డి అన్నారు. అక్బర్‌పేట భూంపల్లి మండలం జంగపల్లిలోని ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులకు సైన్స్ నమూనాలు, ప్రయోగాలు, రంగవల్లులు, ప్రహేళిక పోటీలను నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ప్రతి విద్యార్థి విద్యా విజ్ఞానం కలిగి ఉండాలని తెలిపారు విద్యతో విద్యార్థులు ఉన్నత శిఖరానికి ఎదుగుతారన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిద్ధి వెంకటేష్, పేల రవి, కారంపుడి సౌజన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## బండి బహిరంగ క్షమాపన చెప్పాలి

- హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాకేష్



నవతెలంగాణ-కోహెడ

మంత్రి పొన్నంపై అనుచిత వాఖ్యలు చేసిన ఎంపీ బండి సంజయ్‌కుమార్ బహిరంగ క్షమాపన చెప్పాలని హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాకేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంపీ నమ్మిన హిందుత్వం ఇదేనా అమ్మను అవమానించడం సమంజసమేనా అంటూ ప్రశ్నించారు. సీట్ల కోసం ఇలాంటి మాటలు మాట్లాడి పబ్బం గడిపే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు ఎంపీ బండికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఆయనవెంట యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంతల శివారెడ్డి, మండల అధ్యక్షుడు దూలం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జెరిపోతుల కుమారస్వామి, నాయకులు శాతవేని అజయ్, బొలుమల్ల అనిల్ తదితరులున్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న కాటం వినయ్ కుమార్



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని రాజగోపాల్‌పేట్‌కు చెందిన కాటం వినయ్ కుమార్ గోల్డ్ మెడల్, సర్టిఫికెట్లు అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ 16వ స్నాతకోత్సవంలో 2021-23 ఎంపీజీ రంగస్థల కళల శాఖ ( థియేటర్ ఆర్ట్) కోర్సులో అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందరరాజన్ చేతుల మీదుగా వినయ్‌కుమార్ గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళసై వినయ్‌ని అభినందించారు. కాటం వినయ్ మాట్లాడుతూ గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఈ ప్రోత్సాహంతో అత్యంత ఉన్నతమైన స్థానానికి చేరుకుంటానన్నారు. దగ్గరుండి ప్రోత్సహించి ముందుకు నడిపించిన హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్, డీన్ కోట్ల హనుమంతరావు, యూనివర్సిటీ వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్, అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.